కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 6 ఆగస్టు , 2025 16 పేజీలు




## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి..



రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

2వ పేజీలో...



# స్కానింగ్ లేదు... స్మార్ట్ ఫోటోలే

**కాంట్రాక్టర్ బిల్లుల కోసం కనికట్టు**

**ఖాకీల జీతాల కంటే చలానాలే ఎక్కువ...**

**అధికారుల లెక్క ప్రకారం నెలకు కోటి పైమాటే**

**సిగ్నల్ ఏర్పాటు.. రోడ్ మూసివేత..**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిరంతర ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 24 చోట్ల సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేశారు. అవన్నీ వాడుకలో ఉన్నప్పటికీ కేవలం ఎస్ఆర్ఆర్ చౌరస్తా, ప్రతిమ, రాంనగర్, బైపాస్ కూడళ్ళలో మాత్రమే సిగ్నల్స్ పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కాంట్రాక్టర్ బిల్లుల కోసం అధికారులంతా ఒక్కటయ్యారు. కనిపించే ముదోకన్న పనిచేయకున్న జనాలకు పనిచేస్తున్నట్లు నమ్మించి ప్రజాధనాన్ని దోచుకునేందుకు సిద్ధం అయ్యారు. సీసీ కెమెరాలు, వైఫై జోన్లు, మైక్ సిస్టంలు పేరిట 24కోట్ల బిల్లులు తీసుకునేందుకు అధికార యంత్రాంగం ఒక్కటైన తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

2 లో..

## కాళేశ్వరంతో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాకు ఏ మేర సాగునీరు ఇచ్చారు

**మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతలు.. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



గోదావరిఖని, ప్రభాతవార్త : ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏ మేర సాగునీరు ఇచ్చారో బిఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా చెప్పగలరా అంటూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు.

2లో

### రాష్ట్ర అధ్యక్షుని సాక్షిగా బిజెపిలో

## భగ్గుమన్న విభేధాలు

**ఆది నుంచే అంతర్గత కుమ్ములాటలు**

**కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐచే విచారణ చేయించాలి**

**బిసి జాబితాలో ముస్లింలను చేర్చవద్దు**

**స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చూపాలి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు**

**పెద్దపల్లిలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం**

పెద్దపల్లి, ప్రభాతవార్త : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా సాక్షిగా జిల్లా నాయకత్వం లో విభేదాలు భగ్గుమన్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమిత్కులైన రామ చంద్రారావు మొట్ట మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఆయనకు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ ఎత్తున ఒగ్గు డోలు కళాకారులతో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా గజమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈక్రమంలో బిజెపి వివిధ వర్గాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది.



2వ పేజీలో...

## ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి

**విద్యార్థులు రోజూ బడికి వచ్చేలా చూడాలి**

**ఎంఈఓలు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలి : కలెక్టర్ పమేలా సత్పతి**



2వ పేజీలో...

# స్కానింగ్ లేదు... స్మార్ట్ ఫోటోలే

### కాంట్రాక్టర్ బిల్లుల కోసం కనికట్టు

### ఖాకీల జీతాల కంటే చలానాలే ఎక్కువ...

### అధికారుల లెక్క ప్రకారం నెలకు కోటి పైమాటే

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కాంట్రాక్టర్ బిల్లుల కోసం అధికారులంతా ఒక్కటయ్యారు. కనిపించే ముడోకన్ను పనిచేయకున్న ....జనాలకుపని చేస్తున్నట్లు నమ్మించి ప్రజాధనాన్ని దోచుకునేందుకు సిద్ధం అయ్యారు. సీసీ కెమెరాలు, వైపై జోన్లు, మైక్ సిస్టంలు పేరిట 24కోట్ల బిల్లులు తీసుకునేందుకు అధికార యంత్రాంగం ఒక్కటైన తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..... సిగ్నల్ ఏర్పాటు...రోడ్ మూసివేత: కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిరంతర ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు 24 చోట్ల సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేశారు. అవన్నీ వాడుకలో ఉన్నప్పటికీ కేవలం ఎస్ఆర్ఆర్ చౌరస్తా, ప్రతిమ, రాంనగర్, బైపాస్ కూడళ్ళలో మాత్రమే సిగ్నల్స్ పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. ట్రాఫిక్ జామ్ అవుతుందని చెప్పూ, కొన్ని చోట్ల సిగ్నల్స్ ఉన్నచోట ఏకంగా రోడ్లను బారికేడ్స్ తో మూసివేశారు. మరికొన్ని చోట్ల సిగ్నల్స్ పనిచేయడం లేదు. స్కానింగ్ కెమెరాలు అన్ని కూడళ్ళలో ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటికీ ట్రాఫిక్ సిబ్బంది వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్ ఫోటోలే వాహనదారుల జేబులకు చిల్లులు పెడుతున్నాయి. 720 కెమెరాలతో పర్యవేక్షిస్తున్నామని చెప్పే ట్రాఫిక్ పోలీసులు అవి ఎక్కడ పెట్టారో మాత్రం చెప్పడం లేదు. ఎందుకంటే అవన్నీ గత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల ఇండ్లతో పాటు పదవీకాలం అయిపోయిన పోలీసు అధికారులు, పనిచేస్తున్న అధికారుల సొంత ఇండ్ల ముందు ఏర్పాటు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం..ఎందుకంటే ప్రజల బాగోగులు చూసుకునే ప్రజాప్రతినిధులు, రక్షణ కల్పించే పోలీసు అధికారులు భద్రతలో ఉంటే ప్రజలకు రక్షణ కల్పించినట్లు కొత్త నిర్వచనం చెప్తున్నారు.

మూన్నాళ్ళ ముచ్చటే: అవును...ఇదంతా మూన్నాళ్ళ ముచ్చటే... ఆ లోపు బిల్లులు తీసుకొని వాటాలు పంచుకొని వెళ్ళిపోవటమే....ఆర్భాటంగా స్మార్ట్ సిటీ నిధులతో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ అన్ని పని చేయకపోవడం తలవంపులు తెస్తుందని బయటకు చెప్పుకోలేక ప్రజాప్రతినిధులు, అధికారులు ఏకమై కొత్త మోసానికి తెర లేపారు. కనిపించేవాటిని పనిచేస్తున్నట్లు నమ్మించి బిల్లులు వచ్చేలా చేసుకొని బయటపడటమే కోసమే ఇదంతా చేస్తున్నట్లు తెలుస్తుంది. జీతాల కంటే చలానాలే ఎక్కువ: గత నెలలో అధికారికంగా ఉన్నతాధికారులు ఒక్క నెలలో కోటి పది లక్షలు స్కానింగ్ కెమెరాలతో నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు విధించినట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ లెక్కన నెలకు కోటికి పైగా ఆదాయం వసూలు చేస్తే ట్రాఫిక్ సిబ్బంది జీతాల కంటే వాహనదారులు చెల్లించే జరిమానాలు ఎక్కువ ఉన్నట్లు స్పష్టం అవుతుంది. పనితీరు కనిపించేటట్లు కనికట్టు చేసి కాసులు రాబట్టుకోవడమే అన్నట్లు వ్యవహరిస్తున్న అధికారుల పనితీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఉన్న సిగ్నల్స్ వ్యవస్థకు కరెంట్ బిల్లులు కట్టలేక పనిచేయకుండా పోయిన సంగతి మరువకముందే స్మార్ట్ నిధులను మరింత స్మార్ట్ గా దోపిడి చేసేందుకు సిద్ధమైన కాంట్రాక్టర్ అధికారుల తీరుపై స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







# ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి

### విద్యార్థులు రోజూ బడికి వచ్చేలా చూడాలి

### ఎంఈఓలు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలి : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్ళు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూళ్లలో ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని, క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చూడాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలియజేయాలని, రోజు పిల్లల్ని పంపించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కల్పించిన అన్ని సౌకర్యాలు వినియోగంలో ఉండాలని, నిరుపయోగంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ఆదేశించారు. హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా వంటి వాటిని నిర్ణీత మోతాదుకు మించి వాడొద్దని అన్నారు. మండల విద్యాధికారులు జిల్లాలోని పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలను తరచూ సందర్శిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు తీరును, నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలల్లో గదులను ఖాళీగా ఉంచరాదని, రీడింగ్, డైనింగ్, లైబ్రరీ తదితర అవసరాల కోసం వినియోగించుకోవాలని అన్నారు. గదులు, కల్పించిన సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలో చదవడం, రాయడం, బేస్ లైన్ ఫలితాల నమోదు వంటి ఆన్లైన్ అంశాలపై సమీక్షి ంచారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైని, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# కాళేశ్వరంతో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాకు ఏ మేర సాగునీరు ఇచ్చారు

### మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతలు

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త : ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఏ మేర సాగునీరు ఇచ్చారో బిఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా చెప్పగలరా అంటూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీకి సవాల్ విసిరారు. గోదావరిఖని తిలక్ నగర్లోని మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా ఇంట్లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డవారు నేడు మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్లో ఏర్పడిన అనేక లోపాలను దేశస్థాయిలో నిపుణులైన ఎన్డిఎస్ఎ వెల్లడిరచిందని, వారు అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్ట్ పనితీరు నేరుగా ప్రశ్నార్థకమై నీటిని తప్పించడమే దీనికి నిదర్శనమని వివరించారు. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక ప్రకారం అసెంబ్లీలో చేసి బిఆర్ఎస్ అవినీతిని ప్రజలకు బహిర్గతం చేస్తామన్నారు. కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బిఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కేవలం 9 రోజుల్లో 9వేల కోట్లు రైతు భరోసా పథకంగా పంపిణీ, 2 లక్షల రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో పాడి ధాన్యం కొనుగోలు, సన్నల కోసం ప్రతి క్వింటాల్కు రూ.500 బోనస్, ఇలా అనేక పథకాలతో రైతు క్షేమానికి అంకితమై ఉన్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షుడు గట్ల రమేష్, నాయకులు బొమ్మక రాజేష్, సింహాచలం, పెద్ద పల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్, నాయకులు మంద రమేష్, దేవిడ్, నర్సోజీ, శివ, ఓంకార్, సాజిద్ పాల్గొన్నారు.



# రాష్ట్ర అధ్యక్షుని సాక్షిగా బిజెపి భగ్గుమన్న విబేధాలు

### ఆది నుంచే అంతర్గత కుమ్ములాటలు

### కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సిబిఐచే విచారణ చేయించాలి

### బిసి రిజర్వేషన్లో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు

### బిసి జాబితాలో ముస్లింలను చేర్చవద్దు

### స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చూపాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు

### పెద్దపల్లిలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

పెద్దపల్లి, ప్రభాతవార్త : పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా సాక్షి గా జిల్లా నాయకత్వంలో విభేదాలు భగ్గుమన్నాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన రామచంద్రారావు మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఆయనకు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. భారీ ఎత్తున ఒగ్గు డోలు కళాకారులతో ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా గజమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈక్రమంలో బిజెపి వివిధ వర్గాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో పెద్దపల్లి పోలీస్ యంత్రాంగం ఇరువర్గాలను వారిని చెదరగొట్టారు. అనంతరం ఎంబి గార్డెన్కు చేరుకున్న అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని, ఆ ఫలితం కాంగ్రెస్ పార్టీ అనుభవిస్తుందని అన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో పార్టీ బలమైన శక్తిగా అవతరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి లక్ష కోట్లు దోచి, తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎరువులు సరఫరా చేస్తున్నప్పటికీ బ్లాక్ మార్కెట్కు తరలిస్తు న్నారని ఆరోపించారు. రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ చేసిన ఘనత బిజెపికే దక్కుతుందని అన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం విస్తరణకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని తెలిపారు. పార్టీలో అంతర్గత విభేదాలు పక్కన పెట్టి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. గత ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఎమ్మెల్సీ మల్క కొమురయ్య పార్టీలో కష్టపడి పని చేసే తగిన ప్రతిఫలం లభిస్తుందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 95 శాతం మంది ఉపాధ్యాయులు తనకు మద్దతు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి తన అనుచరులతో బిజెపిలో తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రా రావు నల్ల మనోహర్ రెడ్డికి, ఆయన అనుచరులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, గోమాస శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, కందుల సంధ్యారాణి, చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కన్నం అంజయ్య, నారాయణ రెడ్డి, మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు చిలారపు పర్వతాలు, జంగ చక్రధర్ రెడ్డి, వల్లె సదానందం, పర్స సమ్మయ్య, రాజగోపాల్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలి..

### రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి..కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..

ప్రభాతవార్త కొనరావుపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు సోమవారం కోనరావుపేటమండలంలోని మర్తన్నపేట పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల రమణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకుంటుండడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికసహాయాన్నిసద్వినియోగం చేసు కుంటూ ఇంటిని పూర్తిచేయడంపైయజమానురాలినిఅభినందించినారు. ఇంటికి బేస్ మేట్, రూఫ్ లెవెల్ కింద ఇప్పటికే రూ.2 లక్షలు లబ్దిదారు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. ఆర్ సీ లెవెల్ పూర్తి అయినందున (మూడవ) చివరి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. తన భర్తకు కంటి సమస్య ఉందని, ఆదుకోవాలని రమణ కలెక్టర్ కు విన్నవించారు. రమణ భర్తకు సిరిసిల్ల పట్టణంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్ రెడ్డి హౌసింగ్ డిఇ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వీడిన హత్య కేసు మిస్టరీ

## వివాహేతర సంబంధమే కారణం

## సి.పి గౌష్ ఆలం



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన జరిగిన అనుమానాస్పద మృతి కేసు ను కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు. మృతుడు సంపత్ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని గుర్తించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. జులై 29న సుభాష్ నగర్ కు చెందిన ఐలవేణి సంపత్ (45) రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గ్రంథాలయంలో స్వీపర్‌గా పనిచేసిన సంపత్ మరణం పై అతని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)పై అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలోరమాదేవికి కిసాన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య (50) తో వివాహేతర సంబంధం ఉందని గుర్తించారు. భర్త సంపత్ మద్యానికి బానిస కావడంతో తరచూ రమాదేవిని కొట్టేవాడనీ విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువైన కీసరి శ్రీనివాస్ (35) (ఖాదర్ గూడెం) లతో కలిసి సంపత్‌ను హత్య చేయాలని ప్లాన్ వేసింది. రాజయ్య, శ్రీనివాస్ కలిసి సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్దకు రమ్మని చెప్పి, అక్కడ మద్యం తాగించి మత్తులోకి వెళ్లిన తర్వాత అతడిని చంపమని చెప్పింది. రమాదేవి కోరిక మేరకు రాజయ్య, శ్రీనివాస్ తమ వెంట తెచ్చుకున్న గడ్డి మందు (హెర్బిసైడ్)ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారు. సంపత్ చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత, రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ ముగ్గురూ కలిసి సంపత్ కోసం వెతుకుతున్నట్లు నటించి సంపత్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకోవడంతో కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు తాండ్ర నరేష్, లక్ష్మా రెడ్డి బృందాన్ని సిపి గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## అదుపు తప్పి కింద పడి వ్యక్తి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన గుడేల్లి రాజయ్య అనే వ్యక్తి నడుస్తూ కారుజారి కింద పడడంతో మృతి చెందాడు. రాజయ్య, అతని భార్య లలిత ఇద్దరు వ్యవసాయ పని నిమిత్తం వెళ్తుండగా రాజయ్య కట్టుకున్న లుంగిపై కాలు పడి అదుపు తప్పి సోమవారం కింద పడిపోయాడు. అతని ముక్కు నుండి రక్తం కారుతుండటంతో వెంటనే 108 ద్వారా ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. రాజయ్య భార్య లలిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన భర్త మృతిపై తనకు ఎటువంటి అనుమానం లేదని, అతను కింద పడిపోవడం వల్లనే మృతి చెందాడని తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## ప్రమాదవశాత్తు వాగులో కాలు జారి పడి రైతు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

ప్రమాదవశాత్తు కాలు జారి వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కమలాపూర్ మండలం జూజునూర్ పల్లి గ్రామంలో జరిగింది. మామిడాల ఇంద్రారెడ్డి అనే వ్యక్తి తన చేనులో గొర్రు కొట్టి సమీపంలో ఉన్న వాగులో ఎడ్లను కడిగిన తర్వాత గొర్రు ను వాగులో కడుగుతుండగా కాలు జారి వాగులో పడిపోయాడు. అతని పై గొర్రె పడడంతో అతను పైకి రాలేకపోయి మృతి చెందాడు. రాత్రి అయ్యే సరికి ఇంద్రారెడ్డి ఇంటికి రాకపోవడంతో అతని భార్య మంజుల ఇతరుల సహాయంతో వాగు వద్దకు వెళ్లి చూసింది. ఎడ్లు బయట ఉన్నాయి, కానీ గొర్రు వాగులో ఉంది. గొర్రును తీసేందుకు ప్రయత్నించగా ఇంద్రారెడ్డి శవం వాగులో తేలింది. ఇంద్రారెడ్డి మృతిపై తనకు ఎటువంటి అనుమానం లేదని, ప్రమాదవశాత్తు వాగులో కాలు జారి పడిపోవడం వల్లనే అతను మృతి చెందాడని మంజుల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ హరికృష్ణ తెలిపాడు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అనారోగ్యం తో చికిత్స పొందుతూ ఉన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ని మంగళ వారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## గుండేడులో విషాద ఘటన...

### - ట్రాలీ ఆటో ఢీ కొట్టడంతో 18 నెలల చిన్నారి మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం గుండేడు గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన కాలేజీ శ్రీకాంత్ రెండు సంవత్సరాల కూతురు రిషిక ఇంట్లో ఆడుకుంటూ బయటకు వచ్చింది. ఆ సమయంలో హసన్‌పర్తి గ్రామస్థుడు అల్లం, ఎల్లిగడ్డలు అమ్ముకునే (టిఎస్ 03 యుసి 5228)ట్రాలీతో రిషికను గుద్దడంతో ఆమెకు తలకు బలమైన గాయం అయింది. వెంటనే ఆ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటనతో రిషిక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తీవ్రంగా కలత చెందారు. అజాగ్రత్తగా ట్రాలీ ఆటో ను నడిపి తన కూతురు మృతికి కారణమైన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ హరికృష్ణ తెలిపారు.

## అక్రమ ఇసుక డంపుల స్వాధీనం

### -అక్రమంగా ఇసుక నిల్వలు చేస్తే చట్ట పరంగా చర్యలు తప్పవు

ఎండపల్లి, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుక ను నిల్వ చేసి రవాణా చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు, రెవిన్యూ పోలీస్ యంత్రాంగం, వివరాలకు వెళితే మండలంలోని మారేడుపల్లి గ్రామంలో అక్రమంగా ఇసుక డంపు చేసి రవాణా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో వెల్గటూర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వరి, బసంత్ నగర్ పోలీసులు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా గ్రామంలోని మూడు శివారు ప్రాంతాల్లో నిల్వ చేసిన 44 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ దొంత రాజేశ్వరి మాటాడుతూ అక్రమంగా ఇసుక నిల్వ చేసారని విశ్వసనీయ సమాచారంతో దాడులు నిర్వహించామని పంచనామా నిర్వహించి, ఉన్నతాధికారులకు నివేదించామని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను వేలం వేస్తామని తెలిపారు. అక్రమంగా ఇసుక నిలువచేసిన, రవాణా చేసిన చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## నేరాలు-దారుణాలు

## ఐలాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### -ఒకరు మృతి, నలుగురికి గాయాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో ఐలాపూర్ గ్రామానికి చెందిన, గాడిపెల్లి నరేష్ (36) అనే యువకుడు ఇటీవల గల్ఫ్ నుంచి రిటర్న్ అయ్యాడు. నరేష్ అతని భార్య, ఇద్దరు పిల్లలు, వాళ్ళ బంధువులు యాదగిరిగుట్ట దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఐలాపూర్ శివారులో గల చెట్టును కారుతో ఢీకొన్నారు. కారు నడిపిస్తున్న వ్యక్తి గాడిపెల్లి నరేష్ అక్కడికక్కడే మృతి చెందగా, కారులో ఉన్న మిగతా నలుగురికి గాయాలు అయ్యాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చిరంజీవి వివరించారు.

## మెట్‌పల్లిలో పిల్లలపై కుక్కల దాడి

### -తీవ్రంగా గాయపడ్డ మూడేళ్ళ బాలుడు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





మెటుపల్లి పట్టణంలో చిన్న పిల్లలపై వీధి కుక్కల దాడిలో ఇరువురు గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసు కుంది. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని బోయవాడకు చెందిన మన్విత్ అనే మూడేళ్ల బాబుపైన కుక్క దాడి చేసి మెడ భాగంలో బలంగా గాయపరు చగా.. చికిత్స కోసం బాలుడిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే ఇందిరానగర్ ప్రాంతంలో రీనా అనే చిన్నారి తోటి పిల్లలతో ఆడుకుం టుండగా కుక్క దాడి చేసి గాయపరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా బోయ వాడలో ఇంటి ముందు ఆడుకుం టున్న మన్విత్ పైన కుక్క విచక్షణ రహితంగా గొంతుపైన, నుదుటి పైన బలంగా కరిచింది. దుబ్బ వాడలో ఇప్పటికీ ఇరవై మందికి పైగా కుక్కల దాడిలో గాయపడ్డారని, రోడ్లపైన కుక్కలు సంచారం చేస్తుండటంతో బయటకు వెళ్దామంటే భయమేస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనాఅధికారులు సత్వర చర్యలు తీసుకుని, కుక్కల బెడద నుండి పట్టణ ప్రజలను రక్షి ంచాలని స్థానికులు కోరు తున్నారు.

### 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం నాగారంలో గ్రామ సమీపంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు ను మంగళవారం సాయంత్రం చేసుకున్నట్లు స్వాదీనం చేసుకున్నట్లు మంథని ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు. గోదావరి నది నుంచి నేషనల్ హైవే రోడ్డు సమీపంలో ఇసుక డప్పు ఉన్నట్లు సమాచారం రావడంతో మంగళ వారం ఎస్సై రమేష్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ హైవే సమీపంలో 20 ట్రాక్టర్లు ఇసుక డంపు ఉండడంతో డంపును స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిం పుకు పాల్పడితే కఠినచర్య లు తప్పవని ఎస్ఐ హెచ్చ రించారు.


**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No. HS 72 of 2025**

**Between:**
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager.
**...Disputant**

**AND**

MR.T.Lakshma Reddy & Others
**...OPPONENTS**

1. Mr.Theepireddy Laxma Reddy, S/o. Theepireddy Venkata Reddy, DOB: 22/07/1958, Occ: Civil Contractor, H.No. 8-5-479, Kothi Rampur, Karimnagar, Telangana-505001. MOB: 9848363823.
2. Mr.Theepireddy Anil Kumar, S/o. Theepireddy Laxma Reddy, DOB: 11/07/1983, Occ: Civil Contractor, H.No. 8-5-479, Kothi Rampur, Karimnagar, Telangana-505001. MOB: 7093066222, Phone No. 9652660568.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.11,37,217=00 (Rupees Eleven Lakh Thirty Seven Thousand Two hundred and Seventeen Only) same posted to 23-08-2025 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 3.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**

**R. Chakardhar**
**Advocate**
H.No: 6-1-295/1,
Padmarao Nagar,
Secunderabad.

# అయ్యా సంజయ్ 5 రూపాయల అన్నపూర్ణ క్యాంటీన్ ఎక్కడ..

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి వ్యాపార చేసుకునే వారి కోసం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేశారని, ఇది నిరతంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ముగిశాక ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదు రూపాయల భోజనం అన్నపూర్ణ క్యాంటీన్ ను ఎందుకు మూసివేశారని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఈ ఐదు రూపాయల భోజనం తింటున్నది తెలంగాణ ప్రజలే కదా ఇతర రాష్ట్రాల ప్రజలు కాదు కదా ఎందుకు బంద్ చేశారో సమాధానం చెప్పాలన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించి ఎన్నికల ముగిసాక మూసి వేయించారన్నారు. రూరల్ డెవలప్మెంట్ లో భాగంగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను హైదరాబాదుకు తరలించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ఫిల్టర్ బెడ్ ని ఏర్పాటు చేస్తే అందులోని మిషనరీస్ ను కూడా అమ్ముకున్న మీరు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు 1989 నుండి జువ్వాడి కుటుంబం రాజకీయాల్లో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. కానీ మీరు 2009లో రాజకీయాల్లోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోయి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి దేవస్థాన ఆలయ



చైర్మన్ గా పని చేసిన గొప్ప వ్యక్తి గురించి ఏ రాజకీయం చేశాడని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు సబబు కాదన్నారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి అంటే ఆటో వెటర్నరీ కళాశాల ఇటు పాలిటెక్నిక్ కళాశాలను తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ రత్నాకర్ రావు దేనన్నారు గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2166 మెట్రిక్ టన్నుల యూరియాను అదనంగా సప్లై చేయడం జరిగిందన్నారు. అవగాహన లేనితనంతో మాట్లాడడం తగదని ఇప్పటికైనా గడిచిన 10 సంవత్సరాలలో మీరు చేసిన దానికంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే మీ కంట రెట్టింపు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళ బొల్లి కబుర్లు పక్కన పెట్టి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు కొనరావుపేట రైతు సబ్ స్టేషన్ గురించి విద్యాసాగర్ రావు ను అడిగితే మీరు నాకు ఊరికనే ఓటు వేశారా డబ్బులు ఇస్తే వేశారు కదా నేను మీకు పని ఎందుకు చేయాలని అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విద్యాసాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల వ్యవధిలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని లేదంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానన్న మాట వాస్తవం కాదా, కొండ్రికల్ల బ్రిడ్జి నిర్మాణం కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన మీరు ఎన్నికల్లో గెలిచాక బ్రిడ్జి ప్రస్తావని తీసుకురాకుండా కాలం వెళ్ళదీసిన మాట వాస్తవం కాదా, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఇది ప్రజలందరికీ తెలుసునన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్,కోరుట్ల మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల అక్షయ్, తోకల నవీన్, డానియల్, రిశ్వంత్,విజయ్, అజయ్, సాగర్,తదితర నాయకులు పాల్గొన్నారు...

# కోరుట్ల వార్త



## తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపు

### ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలి
### కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి



**కోరుట్ల, ప్రభాతవార్త :** తల్లిపాలతో పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రసవించిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు అందించాలని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలను ఆరు నెలల వరకు బిడ్డకు అందించాలని సూచించారు. తల్లిపాలల్లో పోషక విలువల్లుంటాయని ఐదేళ్ల వరకు పిల్లలను అంగన్ వాడి కేంద్రానికి తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలు, అయిల్ ఫామ్ సాగు పంటలపై అవగాహన

*భీమారం, ప్రభాతవార్త :*

భీమారం మండలం మన్నెగూడెంలోని రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగు, వివిధ ఉద్యాన పంటలు పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి జి. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 4 సంవత్సరాల నుండి దిగుబడిపారంభమై 30 సంవత్సరాల వరకు కొన సాగునని తెలిపారు. మొక్కలను 90!! సబ్సిడీ పై రూ. 20లకే ఇస్తున్నా మని, డ్రిప్ పై 80నుండి 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ప్రతి ఎకరానికి రూ. 4వేల 200 సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని, 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని బుగ్గారం మండలంలోని యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4 న ఫ్యాక్టరీ శంకస్థాపన చేస్తున్నారని తెలిపారు. ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, వక్క, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ తో



పాటు మామిడి, అరటి, బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ , దానిమ్మ, అవకాడో వంటి పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ అందిస్తున్నామన్నారు. లిల్లీ పూల సాగుకు ఎకరానికి రూ. 40వేలు, ఉల్లి సాగుకు రూ. 8వేలు బంతి చామంతి గులాబీ పూల సాగుకు రూ. 8వేలు, వెర్మికపోస్టు నిర్మించుకోడానికి రూ. 50వేలు సబ్సిడీ అందిస్తున్నామని తెలుపుతూ ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భారత్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సురేందర్ నాయక్, అన్వేష్ , డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఐలాపూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, నలుగురికి గాయాలు





**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** మండలంలోని ఐలాపూర్ గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం సుమారు నాలుగు గంటల సమయంలో ఐలాపూర్ గ్రామానికి చెందిన, గాడిపెల్లి నరేష్ (36) అనే యువకుడు ఇటీవల గల్ఫ్ నుంచి రిటర్న్ అయ్యాడు. నరేష్ అతని భార్య, ఇద్దరు పిల్లలు, వాళ్ళ బంధువులు యాదగిరిగుట్ట దర్శనం చేసుకుని తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో ఐలాపూర్ శివారులో గల చెట్టును కారుతో డీకొన్నారు. కారు నడిపిస్తున్న వ్యక్తి గాడిపెల్లి నరేష్ అక్కడికక్కడే మృతి చెందగా, కారులో ఉన్న మిగతా నలుగురికి గాయాలు అయ్యాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చిరంజీవి వివరించారు.

# కోరుట్ల సంగెం ఎకీన్ పూర్ వంతెనల స్థల పరిశీలన

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :*

కోరుట్ల పట్టణం నుండి సంగెం, ఏకీన్ పూర్ నుండి సంగెం గ్రామాలలో అసంపూర్ణంగా ఉన్న వంతెన లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వా డి కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఈ వంతెనలను పూర్తి చేయడానికి ని నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయగా కోరుట్ల సంగెం గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన కోసం మూడున్నర కోట్లు, ఎకీన్ పూర్ సంగెం గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెనల పూర్తి కోసం ఒకటిన్నర కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. వంతెనల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి సీతక్క, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మునిసిపల్ మాజీ చైర్మన్ శీలం వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు నయీం, డిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ నేమురి భూమయ్య, జిందం లక్ష్మీ మ్మినారాయణ, పోతుగంటి శంకర్ తదితరులున్నారు



## ఘనంగా మంగళగౌరివ్రతం కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పవిత్రమైన శ్రావణమాసమును పురస్క రించుకొని మంగళ వారం రోజున దుర్గా దేవా లయంలో సామూహిక మంగళ గౌరి వ్రతం కార్య క్రమం నిర్వహించారు. సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, మాజీ పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ, వినయ్ శర్మ , శుక్లా జీ, ఆలయ నిర్వహకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాం

-విద్యార్థి సమగ్ర అభివృద్ధికి అధ్యాపకులు కృషి చేయాలి

-కళాశాల మరమ్మత్తుల కోసం 14 లక్షల రూపాయలు కేటాయించడం సంతోషకరం

-కళాశాల ఆకస్మిక తనిఖీలో జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పరిధిలోని కొడిమ్యాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ మంగళవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అధ్యాపకుల బోధన విధానం, ఆన్లైన్ క్లాసులు, కళాశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొడిమ్యాల కళాశాల మరమ్మత్తుల కోసం 14 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదివే సైన్స్ విద్యార్థులకు ఫిజిక్స్ వాలా సంస్థ ద్వారా ఎప్సెట్, నీట్ తరగతులు, ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్, సి ఎ ఎంట్రన్స్ కోసం ఉచిత ఆన్లైన్ తరగతులు అందించడం జరుగుతుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డు ప్రణాళిక ప్రకారం పాఠాలు బోధించాలని ప్రతి శనివారం విద్యార్థులకు క్రీడలతో పాటు వ్యక్తిత్వ వికాస తరగతులను తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్క అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ విద్యాధికారి, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలి

-యూఎస్పీసి స్టీరింగ్ కమిటీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్ భవన సముదాయం ముందర యు ఎస్ పి సి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి, సిపిఎస్ ను రద్దు చేయాలి, మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు మంజూరు చేయాలి, అలాగే హెల్త్ కార్డులు మంజూరు చేయాలి, 2023 పిఆర్సి వెంటనే ప్రకటించాలి పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలి కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలి. 398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి. 317 బాధిత ఉపాధ్యాయులకు స్థానికత కల్పిస్తూ న్యాయం చేయాలి. రిటైర్డ్ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలి, 2008 డి ఎస్ సి కాంట్రాక్టు ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి అని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారికి ప్రతినిధ్యం చేశారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుకోవెల శ్యాంసుందర్,డిటిఎఫ్ అధ్యక్షులు రామ్ రెడ్డి, టి పి టి ఎఫ్ అధ్యక్షులు రామచంద్రం, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భుమేశ్వర్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నరేందర్, టి పి టి ఎఫ్ జిల్లా బాధ్యులు రఘుపతి యాదవ్, ఓజ్జ శ్రీనివాస్, రామేశ్వర్, పివి ప్రసాద్, శ్రీధర్ బల్ల సత్యనారాయణ, టివి కృష్ణ కుమార్, ప్రభాకర్, ఆంజనేయులు, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ దినోత్సవ వేడుకలు మంగళవారం రోజున నిర్వహించారు. ఇటి కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాల రీత్యా సంక్రమించే వ్యాధుల గురించి డైలీ లార్వా సర్వేనెంబర్ ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు అలాగే టిబిఎస్పి సర్వే నిర్వహించడం ద్వారా వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించాలని వారి యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వ్యాధులు సంక్రమించకుండా ముందుగా గుర్తించి సరైన సమయంలో తగిన మందులను అందించాలని, మానసిక ఉపశమన సంరక్షణ వ్యాధికి సంబంధించిన వారిని గుర్తించి తగిన సమయానికి సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నరేష్, పరమేశ్వరి, సిహెచ్ఓ రాజశేఖర్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, శ్రీను, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరిశోధన విద్యార్థుల గ్రామాల సందర్శన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల వ్యవసాయ బాలికల కళాశాల కరీంనగర్ విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ సదస్సులో భాగంగా మంగళవారం రోజున గ్రామీణ వ్యవసాయ కృషి పి ఆర్ ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు గ్రామంలో గల జనాభా గ్రామ ప్రజలు నిర్వహిస్తున్న పనులు గ్రామ సమస్యలు వంటి పలు అంశాల పైన పరిశీలన చేశారు. ప్రతి అంశానికి సంబంధించి చార్టులను తయారు చేసి స్థానిక ఉన్నత ప్రాథమిక పాఠశాలలో గ్రామ ప్రజల ముందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గుడి బాపురెడ్డి, తిరుపతిరెడ్డి, గంగారెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మీనారాయణ, భూపతిరెడ్డి, తిరుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు రాజయ్య, రమేష్, స్వప్న, రజిత, కళాశాల విద్యార్థులు శృతి, దీప్తి, హరిణి, శ్రావణి, స్నేహలత, ప్రణీత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఇంటింటా గృహ సందర్శన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ తక్కళ్ళపెల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి అధ్యక్షతన అంగన్వాడి టీచర్ నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని ఇంటింటి కి వెళ్లి గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు అనంతరం అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవం తర్వాత గంటలోపు ముర్రుపాలు కచ్చితంగా పిల్లలకు ఇవ్వాలి అని మురుపాల ప్రాముఖ్యత ఎంతో విశిష్టత తో కూడుకున్నదని ముర్రుపాలలో రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని అది కచ్చితంగా ఆరు నెలలు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వాటిలో నీటి శాతం పాలలో గల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు దానితోపాటు పోషక విలువలతో కూడిన అదనపు ఆహారం పిల్లలకు ఇవ్వాలి అని వివరించారు డెలివరీ అయిన తల్లులకు పాలు పట్టే విధానము తీసుకోవాల్సిన ఆహార నియమాలను తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నాగమణి ఆశా లత అంగన్వాడి ఆయాలు పుష్పలత చంద్రమ్మ తల్లులు వడ్లూరి స్వర్ణలత మల్లేపల్లి సుమలత గద్దం రమ్య తదితరులు పాల్గొన్నారు





## విశ్వ హిందూ పరిషత్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:





జగిత్యాలలో పట్టణం లోని టౌన్ హాల్లో విశ్వ హిందూ పరి షత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ ఉత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సుంకర మోనిక మాట్లాడుతూ హిందూ మహిళలు అమ్మాయిలు మన హైందవ సంస్కృతిలో కట్టు బొట్టు మరియు సాంప్రదాయాలు మన పండుగలు లవ్ జిహాదుల పైన మాట్లాడారు ఈ కార్యక్రమంలో భీమనాతి ఉమా డాక్టర్ మృదులా రెడ్డి ముదిగంటి ఉమారాణి కలువ సునంద ఒద్నాల రజిత వాణిశ్రీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ జగిత్యాల నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్ కుమార్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్ జగిత్యాల జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న నగర కార్యదర్శి ఎదురుగట్ల వరంధాం భజరంగ్ దళ్ నగర సంయోజక్ పాదం మహేందర్ విశ్వ. దుర్గంకృష్ణ వెంకటేష్ . ఏ సి స్ రాజు ,చిట్ల గంగాధర్ అశోక్ రావు జగిత్యాల లోని వివిధ కాలేజీల అమ్మాయిలు సేవికాసమితి మహిళలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

**-యూరియా కొరత పై అసత్య ప్రచారాలను మానుకోవాలి**

**-కిసాన్ సేల్ స్టేట్ కోర్డినేటర్ సత్యంరెడ్డి**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ స్టేట్ కోర్డినేటర్ వాకిటి సత్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కోరుట్ల నియోజక వర్గంలో ప్రతిపక్ష నాయకులు యూరియా మీద అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుక యూరియా తక్కువ పంపడం జరిగిందని అన్నారు. యూరియా పంపిణీ తక్కువ చేస్తున్నప్పటికీ రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ వహించి సరిపడేలా రైతులకు అందజేయడం కోసం కృషి చేస్తున్నారు. రాష్ట్రానికి యూరియా పంపిణీ కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత. దీనిపై కనీసం అవగాహన లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే యూరియా కొరత ఏర్పడ్డదని మాట్లాడడం భావ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని కనీస అవగాహన లేకుండా అవగాహన లేకుండా మాట్లాడడం సరైనది కాదని అన్నారు షుగర్ ఫ్యాక్టరీ విషయంలో ఎంపీ అరవింద్ కు ప్రతి విషయం తెలుసు ఏ రోజు కూడా అరవింద్ బాండ్ పేపర్ విషయం గానీ పసుపు బోర్డు విషయం గానీ ఏనాడు కాంగ్రెస్ పార్టీ విమర్శించలేదు మిమ్మల్ని విమర్శించింది బిఆర్ఎస్ పార్టీ కానీ ఇప్పుడు యూరియా విషయంలో మాకు అన్యాయం జరుగుతుంది పసుపు బోర్డు కార్యాలయానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విన్నవించుకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని పసుపు బోర్డు ఆఫీస్ కొరకు కేటాయించారు ఇది రైతులపై రేవంత్ సర్కారుకు ఉన్న ప్రేమ యూరియా కోసం ప్రతిపక్షాలు అన్నీ కలిసి మాతో బీజేపీపై ఒత్తిడి తేవాలని కోరారు. రేవంత్ రెడ్డి సర్కారు రైతు వ్యతిరేక సర్కారు అంటే ఊరుకునేది లేదు అన్నారు. ఎవరైనా యూరియా విషయంలో అవగాహన లేకుండా మాట్లాడి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని కోరడమైనది. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, రాష్ట్ర ఫిషర్మాన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## టీయుడబ్ల్యుజె జిల్లా కార్యదర్శికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:



టీయుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా జాయింట్ సెక్రటరీగా ఇటీవల నియామకమైన బిజ్జారపు నవీన్ ను మెటుపల్లి ప్రెస్ క్లబ్(హెచ్143) అధ్యక్షుడు లక్కంమల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. విలేఖరుల సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ నవీన్ మాట్లాడుతూ.. టీయుడబ్ల్యుజె(హెచ్143) యూనియన్ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని, సభ్యులకు అండగా జిల్లా యూనియన్ నిలుస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి గౌడ్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బిజ్జారపు రఘునాథ్, బండారి శివ, ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దురిశెట్టి హరీష్ లతో పాటు ,మారుతి, విజయ్, అనిల్, వెంకటేశ్వర్లు, రత్నాకర్, నరేందర్, స్మరన్ బాబు, రాజేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**-బీజేపీ రాష్ట్ర నాయకులు పైడిపెల్లి సత్యనారాయణ**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



బిజెపి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, పేద ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు పైడిపల్లి సత్యనారాయణ అన్నారు. బీజేపీ మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మేడిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా ప్రాంత ప్రాంత రైతుల చిరకాల స్వప్నం అయినటువంటి పసుపు బోర్డును నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మెప్పించి ఒప్పించి తీసుకు రావడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక విద్యా సంస్థ అయినా జవహర్ నవోదయ విద్యాలయంను ఎంపీ మన కోరుట్ల నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎంపీ అరవింద్ చొరవతో కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని, రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటీ లు 420 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని, స్థానిక ఎన్నికలు ఎపుడు వచ్చిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ వడ్డెపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు పీసు రాజేందర్ రెడ్డి, గుంటుక సదాశివ్, బత్తిని శంకర్ గౌడ్, ధోనికెలా నవీన్, చిలివేరి మల్లేష్, మెడిచెల్మల రవి, గజవేణి మహేష్, జిన్నా శ్రీకాంత్, అంబటి రాజేష్, గంట రాజేశ్వర్, ఏపూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లుల విడుదలకై అధికారులకు వినతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న అన్ని డిపార్టుమెంటులకు సంబంధించిన అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలవుతున్న మమ్ములను ఆదుకోవాలని సంబంధింత మాజీ ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు మంగళ వారం పట్టణంలోని ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మన ఊరు మనబడి కార్యక్రమంలో పని చేసిన బిల్లులు, ఇ జి యస్ బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని, ఇటీవల ధర్మపురి లో పాత అంజన్న అనే చిన్న కాంట్రాక్టర్ పని చేసి బిల్లులు రాక మనస్థాపం చెంది మృతిచెందాడని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని విద్యా కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు, చిన్న కాంట్రాక్టర్లు అయిన మేము గత రెండు సంవత్సరాల కింద నుంచి చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. పని చేసిన బిల్లులు రాకపోవ డంతో అధికారుల చుట్టు తిరుగుతున్న మమ్ములను పట్టించుకోవడం లేదని, ఇటీవల ప్రజావాణిలో వ్యక్తిగతంగా మీకు మా బాధలను తెలుపుతూ దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. బిల్లులు రాక ప్రస్తుతం మేము తీవ్ర మనస్థాపానికి లోనవుతూ, మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం నెలకొన్నదన్న విషయాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసిన వారందరము కలిసి ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా ఆగష్టు 10 తేది లోపు మా అందరికి ప్రభుత్వం బిల్లులు చెల్లించని యెడల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడు జిల్లా వ్యాప్తంగా పని చేసిన అన్ని పాఠశాలలకు తాళాలు వేసి మా కుటుంబ సభ్యులతో సహా రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడానికి నిర్ణయించుకున్నామని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఇకనైనా మా బాధలను అర్థం చేసుకొని జిల్లా వ్యాప్తంగా మన ఊరు మన బడి పని చేసిన వారందరికీ బిల్లులు ఇప్పించి మా కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.



# హరిత ఇంధన ఉత్పత్తితో పర్యావరణ హితం

**జిల్లా ఎన్పిడిసిఎల్ ఎస్.ఈ సుదర్శనం**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

హరిత(సోలార్)ఇంధన ఉత్పత్తి వల్ల పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది అని ఎన్పిడిసిఎల్ ఎస్. ఈ సుదర్శనం అన్నారు. మెటుపల్లి పట్టణంలో సోలార్ ఇంధన ఉత్పత్తి, ఆవశ్యకత పై మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో ఎస్ ఈ సుదర్శనం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు, భూగ్రహంపై ఉష్ణ తాపం తగ్గించడానికి, కర్బన ఉద్గారాలు నివారించి బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి స్థానంలో పర్యావరణ హితమైన సోలార్ ఇంధన ఉత్పత్తి వైపు విద్యుత్ వినియోగదారులు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత విద్యుత్ అవసరాలకు దేశంలో థర్మల్ స్టేషన్ ల ద్వారా సింహభాగం ఉత్పత్తి జరుగుతోందని, బొగ్గు మండించడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, మనుషులకు శ్వాసకోశ వ్యాధులు, ధూళి, పొగ వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఏర్పడి ఆసుపత్రుల పాలు కావాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈసమస్యలకు ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంసూర్య ఘర్ యోజన, పీఎంకుసుమ్ తదితర పథకాలు ప్రవేశ పెట్టి కోట్లాది రూపాయలు సబ్సిడీల పేరిట అందించి హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సాహిస్తున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజ శ్రేయస్సు కోసం మనందరికీ బాధ్యత ఉండాలని గుర్తు చేశారు. ఈసందర్భంగా సోలార్ పలకల ఉత్పత్తి దారులు వినియోగదారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చి, కిలోవాట్ ఒక్కంటికి అయ్యే ఖర్చు, నిర్వహణ, గ్యారంటీ తదితర సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్, ఏడీఈ మనోహర్, పరిశ్రమల యజమానులు గుంటుక విష్ణు, మైలారం లింబాద్రి, రాజేందర్, పౌల్ట్రీ పరిశ్రమ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, వెల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సలీం, వ్యాపారవేత్తలు గంగుల పండిత్, ప్రతాప్ రెడ్డి, నర్సా రెడ్డి, భాస్కర్ రెడ్డి, కంపెనీ ప్రతినిధి బండి ప్రవీణ్, ఏఈలు అమరేందర్, రవి, అజయ్, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు14 రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 58 మంది మందు బాబులు పట్టుబడిన వారిని సిరిసిల్ల పోలీసులుమంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా 58 మంది మందు బాబులకు జరిమానాలు విధిస్తు సిరిసిల్ల మేజిస్ట్రేట్ జయశ్రీ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రకటనలో తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ దిలీప్ కౌన్సిలింగ్ నిర్వహించి ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ గారు మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం



జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ప్రభుత్వ కళాశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రత్యేక అధికారి రమణారావు మంగళవారం మండలములో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలని సందర్శించారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఐఈఓ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు తరగతులను సందర్శించి,బోధన విధానాలపై సమీక్ష చేశారు. విద్యార్థుల హాజరు,అకడమిక్ రికార్డుల నిర్వహణ, డిజిటల్ తరగతుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు.తరగతుల్లో బోధన పద్ధతులను నేరుగా గమనించి,విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో ప్రత్యేక అధికారి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ,చదువుపై దృష్టి కేంద్రీకరించాలనీ, ప్రభుత్వ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలనీ సూచించారు. క్రమశిక్షణతో మెలిగి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యే జీవితాన్ని మారుస్తుందని, అందుకే ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ దేవరాజు, అధ్యాపకులు నయీమొద్దీన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన త్వరలో ప్రారంభించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలంలోని రేపాక గ్రామములో నిర్మించిన పల్లె దవాఖానా ను వెంటనే ప్రారంభించాలని బిజెపి మండల అధ్యక్షులు అనిల్ కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో భాగంగా మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమానికి గ్రామానికి వెళ్లారు. గ్రామములో నిర్మితమైన పల్లె దవాఖాన ప్రారంభం లేక పోవడముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రొండ్ల మధుసూదన్ రెడ్డి, మామిడి హరీష్, బూత్ అధ్యక్షులు బోల్లం రామ్ సాగర్ ,అంతగిరీ అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వాహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ, వివిధ అన్ని విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆగష్టు 11 తేదీన అల్బెండజోల్ మాత్రలు అందచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్ల ద్వారా ఆగష్టు 11 రోజున స్కూల్, కాలేజీ, ఇంటింటికి వెళ్లి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అల్బెండజోల్ మాత్రలను వంద శాతం వేయాలని, ఒక వేళ మిస్ అయిన పిల్లలకు ఆగష్టు 18 న మాప్ అప్ డే నాడు తప్పక అందించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి చొప్పున అంగన్వాడీ సూపర్వైజర్లు, సి.డి.పి.వో. లు, మెప్మా సిబ్బంది పర్యవేక్షణాధికారులుగా విధులు నిర్వహించాలని, అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సిబ్బంది అందరూ భాగస్వాములు కావాలని, ఈ మాత్రల వలన సైడ్ ఎఫ్ఫెక్టులు ఏమి ఉండవని ప్రజల్లో,తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశం లో డి.ఎం.హెచ్.ఓ. డా. రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. పెంచలయ్య, జిల్లా విద్యా శాఖ అధికారి వినోద్ కుమార్ డి.డబ్ల్యు.ఓ., లక్ష్మీ ్మ రాజం, డిపిఆర్ఓ, వి.శ్రీధర్, డి.పి.ఓ షరీఫ్దీన్ మున్సిపల్ కమిషనర్లు ,ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలని మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కూర సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని నాయకమ్మ ఆలయంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శికి మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలోని మున్నూరు కాపు సంఘాలు సంఘటితమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని కోరారు. మున్నూర కాపు హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మల్లేశం, బోయన్న గారి శ్రీను, సిరపురపు రవి, ఉమ్మడి సంఘ అధ్యక్షులు, మల్లేశం, సంఘ నాయకులు అయిలేని బాబు, కార్యదర్శి, శీను, ఆదర్శ సిరపరపు రవి, బోయన్న గారి లింగం, శీను, ఛత్రపతి శివాజీ సంఘ అధ్యక్షులు పరశురాములు, కార్యదర్శి పల్లె శీను, కోశాధికారి వేషాల రాజు, అక్కపల్లి రవి, నాగరాజు, సిరపరపు అంజయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో మంచి నీటి సదుపాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో మంగళవారం మంచి నీటి సదుపాయం కల్పించారు.గ్రామ ముదిరాజు కులస్థుల కోరిక మేరకు కరీంనగర్ ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో బోర్ వేశారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షుడు అనిల్ కుమార్,రొండ్ల మధుసూదన్ రెడ్డి,కామల్ల ఎల్లేష్ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష మేరకే కాలేశ్వర నిర్మాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం జరిగిందని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. కాలేశ్వర నిర్మాణ అవకతవకలపై ఘోష్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వము ఇద్దరు వ్యక్తులను తప్పు పట్టడం సరికాదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు రాష్ట్ర తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను కాళేశ్వరం నీరు రాకుండా చేసి ప్రజల మనసులో కెసిఆర్ ను దోషిగా నిలబెట్టేందుకు ప్రభుత్వము దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని మండిపడ్డారు. అలాంటి చర్యలను తెలంగాణ ప్రజలు క్షమించరని అన్నారు. కాళేశ్వరం నీటితోనే గత ఏడాది పంటలు పుష్కలంగా పండాయని, పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని ప్రభుత్వము గొప్పలు చెప్పుకుందని అదంతా కెసిఆర్ చలువే అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన తీరుపై మాజీ మంత్రి హరీష్ రావు ఒక్కొక్కటిగా చీల్చి చెండాడి ప్రజల ముందు వివరిస్తున్నారని ప్రభుత్వానికి చిత్తశుద్ధి దమ్ము ధైర్యం ఉంటే హరీష్ రావు ముందుకు వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రభుత్వానికి వారి పక్కన ఏమి జరుగుతుందో తెలియదు కానీ, ఘోష్ ఇచ్చిన 650 పేజీల నివేదిక ఎప్పుడు చదివారని ఎద్దేవా చేశారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో విద్యుత్ కలకలం, నీటి కొరత లేదని 20 నెలల కాంగ్రెస్ పాలనలో మంచినీటికి సాగునీటికి తెలంగాణ ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే ప్రభుత్వ అసలు రూపం బయటపడుతుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ పేరిట ఆందోళనకు దిగుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో మేడిగడ్డ కాళేశ్వరం మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. సమావేశంలో మండల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపా గారి వెంకట స్వామి గౌడ్, పెద్దవేని వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, దయాకర్ రావు, చేరాల వెంకటస్వామి గౌడ్, పిట్ల శ్రీమతి లతోపాటు మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులపై నాయకుల కక్ష

ఇల్లంతకుంట,ప్రభాతవార్గ్రామ

పంచాయతీ కార్యదర్శులపై కొందరు నాయకులు కావాలని కక్ష పెంచుకుంటున్నారని ఇల్లంతకుంట మాజీ ఎంపిటిసి ఒగ్గు నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కోసమే కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిని ఏ కారణం లేకుండా బదిలీ చేయడం ఏంటని ప్రశ్నించారు.ఇల్లంతకుంట గ్రామ ప్రజల్లో ఎవరైన కానీ కార్యదర్శులపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారా? వారు ఎవరైనా తప్పు చేశారా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం లేనప్పటికీ, అధికారులపై ఒత్తిడి చేసి వాళ్ళని బదిలీ చేయడం సరికాదన్నారు.

# అవకతవకలపై విచారణ జరిపించాలి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ ది సహకార బ్యాంక్ చైర్మెన్ గడ్డం విలాస్‌రెడ్డి మంగళవారం కరీంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. విలాస్ రెడ్డి మాట్లాడుతూ. గత పాలకవర్గం ( 2007 నుండి 2017 వరకు)చేసిన పలు అవకతవకలపై మండిపడ్డారు. ఆగస్టు 3న జరిగిన సర్వ సభ్య సమావేశాన్ని మాజీ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ ఎందుకు తప్పుపట్టారని అన్నారు. సర్వసభ సమావేశం 1964 నుండి సహకార చట్టం ప్రకారం జరిగిందని గడ్డం విలాస్‌రెడ్డి అన్నారు. సభ ను వాయిదా వేస్తే అదే సభను తిరిగి ఏ రోజైతే సభ ఉంటుందో అదే రోజు సభ నిర్వహించుకునే హక్కు ఉంటుందన్నారు. 2009 సంవత్సరంలో నిర్వహించిన మహాసభకు 1780 మంది హాజరైనారని తప్పుడు రికార్డు సృష్టిస్తూ, బైలాను మార్చారు. కళాభారతిలో కూర్చునేందుకు సీట్ల కెపాసిటీ 300 మంది ఉంటే 1780 మంది అని తప్పుడు లెక్కలు చూపెట్టారు. అంతమంది కూర్చోవడానికి కరీంనగర్ కళాభారతిలో స్థలం



ఎక్కడ ఉందని కర్ర రాజశేఖర్‌రెడ్డి నీ ప్రశ్నించారు. ఆ బైలా మార్చడం చట్ట వ్యతిరేకం కాద అని అన్నారు. హైకోర్టు నుండి ఆర్డర్ ను తప్పు పట్టడం, నోటీసులు కూడా తప్పు కాదా, జిల్లా సహకార అధికారి ఇచ్చిన ఆర్డర్ ప్రకారం గత నెల తొమ్మిదో తారీఖున నోటీసులు పంపించడం జరిగిందన్నారు. దాదాపు 15 మందికి వారి చిరునామా ప్రకారం, నోటీసులు పంపిస్తే అందులో సగం కంటే కూడా ఎక్కువ లేరని, అడ్రస్ లో వ్యక్తులు లేరని నోటీసులు తిరిగి వచ్చాయన్నారు. అంటే బ్యాంకులో కూడా తప్పుడు అడ్రస్ లు ఇచ్చి బ్యాంకును మోసం చేశారనీ విలాస్ రెడ్డి అన్నారు. నోటీసులు నాకు ముట్టలేదు అని చెప్పుకుంటూ సమావేశంలో నోటీసులో ఉన్న అంశాలన్నిటి పైన మాట్లాడడం జరిగింది, అంటే ఆయనకు నోటీసులు ముట్టినట్టా లేదా ఆయనే సమాధానం చెప్పాలన్నారు. ఆ బ్యాంక్ అధికారిని సస్పెండ్ చేసింది నువ్వు కాదా ?నకిలీ బంగారం విషయంలో కింది వారిపై చర్య తీసుకోకుండా అప్పుడున్న సివో ను సస్పెండ్ చేశావు, అదే విషయమై తను కోర్టుకెళ్లి కింది వాళ్ళు ఎందుకు సస్పెండ్ చేయలేదు అనే విషయం మీదనే ఆయనకు పని చేయకుండా 32 లక్షల కట్టాల్సి వచ్చిందన్నారు. ఇది మాజీ అధ్యక్షుడి నిర్వాకం కాదా ? అప్పుడే అందరి మీద చర్య తీసుకుంటే ఈ 32 లక్షలు బ్యాంకు కు లాస్ అయ్యి ఉండేది కాదు కదా అని అన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్ళు అంటున్నాడు, 50 లక్షలు ఖర్చుపెట్టి ఇప్పుడు కోటి రూపాయలు ఇవ్వాల్సిన పరిస్థితి, దీనికి ఎవరు బాధ్యులు అని అన్నారు. గోల్డ్ అమోంట్ కూడా రికవరీ చేయలేదు ఇన్సూరెన్స్ ఉంటది, ఇన్సూరెన్స్ కూడా కవర్ చేయలేదు, అంటే నీ పాలకవర్గం తప్పు కాదా అని అన్నారు. ఈ సమావేశంలో మడుపు మోహన్, ముఖ భాస్కర్, విద్యాసాగర్, మార్క రాజు, సందీప్, మంగి రవి, నాగుల సతీష్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని యువ దంపతుల ఆత్మహత్య యత్నం

**గ్రామ సభలు లేకుండానే ఇష్టారాజ్యాంగా లబ్ధిదారుల ఎంపిక**

**రోడ్డుపై బైఠాయించి గంట పాటు శాంతియుత ధర్నా**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**

ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్ల విషయం లో రాజకీయం చేస్తున్నారని, అర్హతలు ఉన్నప్పటికీ, వాటిని పక్కన పెట్టి మొదటి జాబితా, రెండవ జాబితా అని చివరికి ఏ జాబితా లో తమ పేరు రాకుండా అన్యాయం చేశారని ఆవేదన చెందుతూ, నిరసన వ్యక్తం చేస్తూ చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన వంతడుపుల శ్రీనివాస్, అతని భార్య సృజన ఇద్దరు కలిసి గ్రామం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రోజున పెట్రోల్ త్రాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. ఈ దృశ్యం చూసిన స్థానికులు పెట్రో బాటిల్ లాక్కునే ప్రయత్నం చేశారు. అప్పటికే కొంత పెట్రోల్





త్రాగిన అనంతరం శ్రీనివాస్ దంపతులు గంట పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి దంపతుల ధర్నా విరమింప ప్రయత్నం చేసి అనంతరం 108 సహాయంతో అస్పత్రికి పంపించారు. ప్రస్తుతం దంపతుల ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. తమకు అన్ని అర్హతలు ఉన్నాయని, ప్రభుత్వం ఇల్లు లేని పేదవారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వమని ఉన్న నిబంధనలను స్థానిక లీడర్లు తుంగలో తొక్కి తమకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని ప్రభాతవార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకుండా గ్రామం లో అధికారులు సర్వే చేసి, గ్రామ సభ నిర్వహించి, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతు న్నారు. అసలు మండల అభివృద్ధి అధికారి పర్యవేక్షణ లో లబ్ధిదారులు ఎంపిక కావాల్సి ఉండగా, లీడర్లు లబ్ధిదారులను ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఎంపిక చేసే అధికారం ఎవరు ఇచ్చారో తెలపాలని దంపతులు కోరుతున్నారు. మండలంలో ఎంపీడీఓ పాత్ర ప్రేక్షకపాత్ర అయిందని, అంతా పార్టీ నాయకులే నడిపిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

# ఇసుక దందాతో అరాచకాలు పెరిగిపోయాయి

**సురేష్ మృతికి ఎమ్మెల్యేదే బాధ్యత**

**మృతుడి కుటుంబానికి రూ. కోటి రూపాయలు అందజేయాలి**

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూరు మండలంలో ఊటూరు గ్రామంలోరాత్రి వేళలో ఇసుకదందాతో మండలంలో కాంగ్రెస్ నేతల అరాచకాలు పెరిగిపోయాయని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. మద్దికుంట గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు మృతికి మానకొండూరు ఎమ్మెల్యే నారాయణ బాధ్యత వహించి, మృతుడి కుటుంబానికి రూ. ఒక కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. ఊటూరు గ్రామంలోని మానేరు వాగులో ఏర్పాటుచేసిన ఇసుక రీచులు మూడు ఎమ్మెల్యే నారాయణ కు చెందినవని ఆధారాలతో చూపిస్తానని తెలిపారు. మద్దికుంట గ్రామానికి



చెందిన సురేష్ మృతికి రహదారులపై రాత్రి వేళలో టిప్పర్ నిలిపివేయడం వలనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతే ఆ కుటుంబానికి నేటి వరకు ఆర్థిక సహాయం ఎందుకు అందజేయడం లేదని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. మృతి చెందిన సురేష్ పై ఆ కుటుంబంలో ఐదుగురు సభ్యులు ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వ్యక్తిని కుటుంబంలో కోల్పోవడంతో నిరుపేద కుటుంబం రోడ్డున పడిందన్నారు. ఎమ్మెల్యే నారాయణకు ఇసుక దందా తగదు అని సూచించారు. రాత్రి వేళలో ఊటూరు నుండి అన్నారం వరకు రోడ్డుపై ఇసుక లారీలు నిలిపివేయడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న పోలీసులు ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని, రాత్రి వేళలో ఇసుక రవాణాకు ఎవరు అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసే ముందు , లారీలకు పార్కింగ్ ప్లేస్ ఉంటేనే ప్రభుత్వం అనుమతిలిస్తుందని తెలిపారు. మృతి చెందిన సురేష్ కేసు విషయంలో పోలీసులు న్యాయం చేకూరేలా ఇసుక క్వారీ యజమాని అయిన ఎమ్మెల్యే నారాయణ, మరో ఇసుక యజమాని నారాయణపై వాహనాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సురేష్ మృతి చెందుతే ప్రవేట్ ఆసుపత్రికి పోలీసులు వెళ్లి శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోలీస్ బలగాలతో తరలించడం ఏమిటి అని.. ప్రశ్నించారు. మృతి చెందిన సురేష్ కుటుంబానికి పెద్దకర్మ అయ్యేలోపు ఎమ్మెల్యే నారాయణ కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని, లేనియెడల ఇసుక లారీలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశం లో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, మండల నాయకులు పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, నెల్లి మురళి, బోడ రాజశేఖర్, పిండి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ డే గిఫ్ట్ గా విద్యార్థుల కు సైకిళ్ల పంపిణీ

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కయ్యం తిరుపతి జన్మదినం సందర్భంగా మంగళవారం రోజున ఇండియన్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో సాయి కృష్ణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ సాయి కృష్ణ గారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు బాలికలకు తన స్వంత ఖర్చుతో సైకిళ్లను కొనుగోలు చేసి గిఫ్ట్ గా అందించారు. బాలికలు చదువుకోవాలనే ఉద్దేశ్యం తో ప్రోత్సాహం అందించిన కయ్యం తిరుపతి ని గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల లోనే చదువుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లెంకల మహేష్, చిలివేరు వెంకటేష్, పైడిపెల్లి సతీష్, బరిగెల సదానందం, మర్రి శ్రీనివాస్, కయ్యం శ్రీనువాస్, గూడ తిరుపతి, జాగిరి రవి, అనగోని నరేందర్, పడాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి

**వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష**

**వేములవాడ, ప్రభాతవార్త:**



క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలని వేములవాడ ఎఎస్పి శేషాద్రిని రెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. వేములవాడ సబ్‌డివిజన్ అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పెండింగ్, ప్రస్తుత కేసుల పురోగతిపై విశ్లేషణ చేయడంతో పాటుగా సబ్ డివిజన్ పరిధిలో నమోదైన నేరాల వివరాలు, నేరాల నివారణకు, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు శిక్షలు పడే అవకాశం ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ త్వరిగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సబ్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌లు తరుచూ రివ్యూచేస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి కృషి చేయాలన్నారు. సబ్‌డివిజన్ పరిధిలో తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి, వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, జిల్లాలో ఉన్న రౌడీషీటర్స్‌పై నిఘా కఠినతరం చేసి, తరుచూ తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నిషేధిత గంజాయి, అక్రమఇసుకరవాణా, పిడిఎస్‌బియ్యం, జూదంలాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసిన కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టిసారిస్తూ విలేజ్‌పోలీసు అధికారులుతరుచూ గ్రామాలు సందర్శిస్తూ ప్రజలలో సత్సంబంధాలు మెరుగుపర్చుకోవాలని అన్నారు. ఈసమావేశంలోసిఐ వీర ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, సబ్‌డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్**

**ముత్తారం, ప్రభాతవార్త;**

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ సూచించారు. ముత్తారం మండల కేంద్రంలో ప్రజలకు మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో సెల్‌ఫోన్, కంప్యూటర్ వినియోగం పెరిగిందని, దీంతోఆ మార్గంలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు పుట్టుకొచ్చారని తెలిపారు. చాలా వరకు ఫోన్‌లో, కంప్యూటర్‌లో ఆన్‌లైన్ మోసగాళ్లు బ్యాంక్, వ్యక్తిగత సమాచారం దోచేందుకు ప్రయత్నం చేస్తుంటారని తెలిపారు. ఎప్పటికప్పుడు తమను తాము అప్‌డేట్ చేసుకుంటూ అలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గుర్తు తెలియని లింక్‌లు క్లిక్ చేయవద్దని, యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దని అన్నారు. ఎవరైనా తాము బ్యాంక్ అధికారులమంటూ ఫోన్ చేసి ఓటిపిలు తెలియజేయాలని అడిగిన స్పందించవద్దని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అక్రమదందాలు, అసాంఘిక కార్యకాలపాలపై సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని సూచించారు.

# మాతా శిశు క్రిటికల్ కేర్ బ్లాక్ సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు.అక్కడ అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు. క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ ఇతర బ్లాక్ లను సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్ కేర్ విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్ సమకూర్చుకోవాలన్నారు. అవసరమున్న ఇతర సౌకర్యాలు,మరిన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్యులను, ఇతర సిబ్బందిని సర్దుబాటు తీసుకోవాలన్నారు.



మాతా శిశు విభాగంలో సౌకర్యాలు:

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం లోని ఓపి విభాగం,స్కానింగ్ గదిని పరిశీలించారు.గర్భిణీల తో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిగర్భిణికి టిఫా పరీక్ష తప్పనిసరి అని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు తెలిపారు. ఓపి విభాగంలో ఉక్కపోత వల్ల గర్భిణీలు, పిల్లలు



ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వీలైనన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వెంటిలేషన్ ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు.ఆస్పత్రి ఆవరణలో షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

# శ్రీచైతన్య కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: కరీంనగర్ శ్రీచైతన్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు, రెండవ సంవత్సర విద్యార్థులు ఘనంగా ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్‌రెడ్డి పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడరు.. క్రమశిక్షణ, బాధ్యతయుతమైన చదువు విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు రాబోయే పోటీ ప్రపంచానికి



అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకొని అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీచైతన్య విద్యాసంస్థలు కొనసాగుతున్నాయని తెలిపారు. శ్రీచైతన్య గ్రూప్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తున్నామని



తెలిపారు.పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ,అధ్యాపకుల అత్యుత్తమ బోధన కళాశాలలో ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి,జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి,రాధాక్రిష్ణ, మోహన్‌రావు,ఎజియం,శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు గణేష్ ను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యేలు.. రసమయి, ఆరేపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ మండలంలో పాత్రికేయుడిగా పనిచేస్తున్న మొదంపల్లి గణేష్ తండ్రి మొదంపల్లి లక్ష్మణ్ రావు, అలియాస్ బొంబాయి లక్ష్మణ్ రావు (85) అనే వ్యక్తి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఆరెపల్లి మోహన్ మంగళవారం వేరువేరుగా కలిసి పాత్రికేయుడు గణేష్ ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, జేరిపోతుల సునీల్ ,నెల్లి మురళి, ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించిన ఎస్సై దీకొండ రమేష్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందుర్తి, గూడెం మూల మలుపు వద్ద ముళ్ళ పొదలు, రోడ్ కి అడ్డంగా వున్నా చెట్లను ఎస్సై దీకొండ రమేష్ తొలగించారు. పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లోని వివిధ గ్రామ రోడ్డు మూల మలుపులవద్ద చెట్లు,ముళ్ళ పొదలు పెరిగి మూల మలుపుల వద్ద రాకపోకలకు అంతరాయం కలుగుతు వాహనదారులకు వచ్చేపోయే బండ్లు సరిగా కనబడక పోవడం వలన ఆక్సిడెంట్ లు అయ్యే ప్రమాదం ఉందని గమనించిన ఎస్సై దీకొండ రమేష్ ఇందుర్తి, గూడెం గ్రామ మూలమలుపుల వద్ద గల ముళ్ళపొదలను చెట్లను జెసిబి సహాయంతో తొలగించినారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు స్లో డ్రైవింగ్‌చేయాలి,డ్రంక్‌అండ్‌డ్రైవ్‌చేయకూడదని,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, వాహన దారులు తప్పక హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.అదే విధంగా మూలమలుపుల వద్ద, వాహనాలను చూసుకొని నడపాలని వాహనదారులకు పలు సూచనలు చేసినారు. రోడ్డుకు మూల మలుపుల వద్ద చెట్లను ముళ్ళ పొదలను తొలగించిన ఎస్సై డి రమేష్ కు వాహనదారులు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

-విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన విద్యాధికారి పావని

చిగురుమామిడి, ప్రభాత వార్త:



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని నరేంద్ర మోడీ కానుకగా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పేదరికము చదువుకు అడ్డు రావద్దని ఒక్క సదుద్దేశంతో, ప్రభుత్వ పాఠశాల చదువుతున్న విద్యార్థులు, కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న పిల్లలతోని పోటీ పడడానికి, వారిలో నూతన ఉత్తేజాన్ని అందించాలని ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినటువంటి బండి సంజయ్ కుమార్ కు చిగురుమామిడి మండల ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ పీచుపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ బుదర్తి మహేందర్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాబియ బసిరి, విశ్వకర్మ సెల్ మండల కన్వీనర్ గొల్లపల్లి సదాచారి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు గొల్లపల్లి అరుణ, గ్రామ బూత్ అధ్యక్షులు దొంత కర్ణాకర్, బందారపల్లి రాయమల్లు, బోళ్లి సాయికుమార్, ముదిగిరి రాజు, మల్లం సతీష్, బిజెపి సీనియర్ నాయకులు వంగమల్లయ్య కాశవేణి ఓదెలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు చిగురుమామిడి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## గురుకుల కళాశాలల్లో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

దేవంపల్లి సిఓఈ, డిసిఓ గోలి జగన్నాథం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూర్ (దేవంపల్లి) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో మిగిలిన సీట్లు భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని దేవంపల్లి గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, డి సి ఓ గోలి జగన్నాథం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. మార్చ్ 2025 సంవత్సరం ఉత్తీర్ణులై ఉండాలి. పరీక్ష ఫలితాలలో 420 మార్కుల పైన మార్కులు సాధించిన అర్హులు అన్నారు. గురుకుల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ విభాగంలో ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు నేరుగా దేవంపల్లి గురుకుల విద్యాలయంలో కి వచ్చి ప్రిన్సిపాల్ ను నేరుగా కలిసి అడ్మిషన్ పొందగలరని తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ కొరకు వచ్చేటప్పుడు టీసీ, మెమో, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ జిరాక్స్, నాలుగు ఫొటోస్ వెంట తీసుకొని రాగలరని ప్రిన్సిపాల్ కోరారు.

## ఆపద మిత్ర శిక్షణ విజయవంతం

డిఆర్వో వెంకటేశ్వర్లు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

విపత్తు సమయంలో ప్రజలను రక్షించేందుకు కరీంనగర్ జిల్లాలో మూడు బ్యాచీలుగా సుమారు 300 మందికి " ఆపదమిత్ర " శిక్షణ ఇచ్చామని, రాష్ట్రంలో మొట్టమొదటగా కరీంనగర్ జిల్లాలో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ లో విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఆపదమిత్ర మూడవ దఫా శిక్షణ ముగింపు కార్యక్రమానికి డిఆర్వో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కళాశాల విద్యార్థులు, ఎన్ సి సి వాలంటీర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 300 మంది వాలంటీర్లకు మూడు దఫాలుగా 12 రోజులు శిక్షణ ఇచ్చి విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, రోడ్డు ప్రమాదాలు తదితర ఆపద సమయాల్లో ఈ వాలంటీర్లు ముందుంటారని, ప్రజల ప్రాణాలను రక్షిస్తారని తెలిపారు.జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనే విధంగా ఈ శిక్షణను ఇచ్చామని తెలిపారు. మెడికల్, ఫారెస్ట్, ఎక్సైజ్, పోలీస్, సైబర్, ఫైర్, రూరల్, అగ్రికల్చర్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లు పకడ్బందీ శిక్షణ పొందారని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విపత్తుల కారణంగా పరిస్థితులు చేయి దాటినప్పుడు వీరి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కఠిన శిక్షణ పొందిన ఆపద మిత్రులు అన్నివేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు.

## కళ్యాణలక్ష్మి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలో నెలల తరబడి జాప్యం

ఆందోళనలో లబ్ధిదారులు – పట్టించుకోని రెవెన్యూ అధికారులు

ముత్తారం, ప్రభాతవార్త.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ముత్తారం మండలంలోని కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులను అసహనానికి గురి చేస్తోంది. మండలంలో అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే విషయంలో నెలల తరబడి జాప్యం జరుగుతుంది. మండలంలోని ఓడేడు, ఇప్పలపల్లి, సర్వారం, లక్కారం, ఖమ్మంపల్లి, పోతారం, ముత్తారం, మచ్చుపేట, దరియాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 26 మంది లబ్ధిదారులు గత రెండు, మూడు నెలల కాలంలో కళ్యాణ లక్ష్మికి మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. అయితే రెవెన్యూ అధికారులు ఆ దరఖాస్తులను పరిశీలించి, ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా, నిర్లక్ష్యం వహిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో కార్యాలయంలోని పలువురు అధికారులను లబ్ధిదారులు సంప్రదించినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు త్వరితగతిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి కళ్యాణ లక్ష్మి పథకం మంజూరు అయ్యేలా ఉన్నతాధికారులు చూడాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# వీధి వ్యాపారులు విధిగా భీమా చేసుకోవాలి..

## మున్సిపల్ కమీషనర్ అయాజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



వీది వ్యాపారులు తప్పనిసరిగా భీమా చేసుకుని వారి కుటుంబానికి బాసటగా నిలవాలని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తుందని ఆయన అన్నారు. వీధి వ్యాపారులు 10వేలు తీసుకుని చెల్లించి, 20వేలు తీసుకున్నారు. అది కూడా చెల్లించి, 50వేలు తీసుకున్న వారు ఉన్నారు. అలాంటి వారికి కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్‌లుగా 5-20 మంది వరకు ఉండవచ్చని, ఒక్క గ్రూప్‌గా ఏర్పడిన వారికి 5లక్షల రూపాయల వరకు లోన్ వస్తాయని కమీషనర్ అయాజ్ వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు తప్పనిసరిగా ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. సంవత్సరానికి 436, 20 రూపాయలు చెల్లించవచ్చని ఆయన సూచించారు. వీధి వ్యాపారులు గ్రూప్‌గా ఏర్పడి లోన్ తీసుకుని ఆర్థికంగా ఎదగాలని, ఎక్కడ ఉన్న వారు అక్కడే ఉండకుండా ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. అలాంటి వారికి మున్సిపల్ ఎప్పటికి సహకరిస్తుందని ఆయన వీధి వ్యాపారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ శ్రీకాంత్, సిబ్బంది సిఎల్‌ఆర్పీలు జ్యోతి, మంజుల, సరళలతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

# పై చదువుల కై పేద విద్యార్థి కష్టాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన నీరటి అశోక్ - లత దంపతుల కుమారుడు నీరటి రిషి ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసాన్ని కొనసాగించి తనకు గల విద్యపై ఉన్న మక్కువతో చిన్ననాటి నుంచి కష్టపడి ఇంటర్మీడియట్ వరకు మంచిగా చదివి అత్యధిక మార్కులు సాధించాడు. అంతటితో చదువుపై తన ఇష్టాన్ని వదులుకోక జెఈఈ మెయిన్స్ లో 96.9 శాతంతో ఉత్తీర్ణత సాధించి, 4797 ర్యాంక్ సాధించాడు. వరంగల్ ఎన్ఐటి లో సీటు సాధించాడు. కాలేజీలో చదవడానికి ప్రతి ఏడాది 1.50 లక్షల రూపాయలు అవసరం. మొత్తం ఆరు లక్షల రూపాయలు అవుతాయి. కూలి పని చేసే తల్లిదండ్రులు అంత ఖర్చు పెట్టి చదివించలేరని తెలిసి మదన పడుతున్నాడు. వరంగల్ నిట్ లో తమకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందుల్లో ఉన్నామని, ఎవరైనా దాతలు తమ కుమారుడి చదువుకు తోడ్పాటు అందించాలని రిషి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా 9154037615 ఈ నెంబర్ కు కానీ, నీరటి రిషి అకౌంట్ నెంబర్: 41131965476, ఐ.ఎఫ్.ఎస్.సి : ఎస్‌బిఐఎన్0020143 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హుజురాబాద్ కి పంపించాలని వేడుకుంటున్నారు.

# సాగునీటి కోసం కాట్రపల్లి - దమ్మక్కపేట

## రైతుల అర్ధరాత్రి ఘర్షణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దేవాదుల నుండి వచ్చే సాగునీరు కోసం కాట్రపల్లి, దమ్మక్క పేట రైతుల మధ్య వాగ్వాదానికి, తోపులాటకు దారితీసింది. సోమవారం రాత్రి దేవాదుల నుండి వచ్చే నీరును కాట్రపల్లి గ్రామ శివారులోని తూము వద్ద దమ్మక్క పేటకు చెందిన పలువురు రైతులు తమ గ్రామానికి మళ్ళించడానికి ప్రయత్నించడంతో కాట్రపల్లి రైతులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకోవడంతో ఇరు గ్రామాల రైతుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ నీటి వివాదం ఇరు గ్రామాల రైతుల మధ్య ఉద్రిక్తతకు వారి తీసింది. నీటి కోసం రెండు గ్రామాల రైతుల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడం కోసం మంగళవారం హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాధాకృష్ణ కాట్రపల్లి తూము వద్దకు వచ్చి పరిశీలించారు. రెండు గ్రామాలలో కాలువల వద్ద పోలీసు బలగాలను కాపలా ఉంచారు. ఇరు గ్రామాల



రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. దేవాదుల ప్రాజెక్టు డిఈ ప్రశాంతి సైతం నీటి కోసం గొడవలు పడకుండా వంతుల వారీగా నీటిని వాడుకోవాలని సూచించారు. బుధవారం రైతులతో మాట్లాడతానని ఆమె తెలపడంతో వివాదం సద్దుమణిగింది.

# వీణవంక మండలాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలాన్ని మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తానాజీ వాకాడే సందర్శించారు. ఈ సందర్భంగా వీణవంక మండలంలో పోతిరెడ్డి పల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ గుడి ప్రహరి గోడ నిర్మాణం పై ఫిర్యాదు రాగా సంబంధిత అధికారులతో విచారణ జరిపారు. అనంతరం చల్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి కేంద్రాలను సందర్శించారు. అంతేకాకుండా హరితహార కార్యక్రమం క్రింద చల్లూరు ప్రభుత్వ పాఠశాలలో మొక్క నాటారు. ఆమె వెంట ఎంపిడివో శ్రీధర్, ఎంపివో సురేందర్ కుమార్, పంచాయితీ సెక్రటరీలు నాగరాజు, సుష్మా, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రొద్దున వంట వార్పు...

## రాత్రి ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్థులు...

**వీణవంక, ప్రభాత వార్త:** తమ రెవెన్యూ గ్రామమైన కొండపాక ఇసుక రీచ్ నుండి మా గ్రామం ద్వారా వెళ్ళే ఇసుక లారీలో కొండపాక గ్రామస్తుల వలె మాకు వారంలో సగం రోజులు



పని కల్పించాలి కోరుతూ హిమ్మత్‌నగర్ గ్రామస్థులు చేస్తున్న దీక్ష మంగళవారానికి 27 వ రోజు కు చేరుకోగా ఆగ్రహించిన గ్రామస్థులు వంటవార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ గ్రామ ప్రధాన రహదారి పై వంటవార్పు చేయగా ప్రత్యేక పోలీస్ చేరుకొని వంటవార్పు అడ్డుకున్నారు. చేసేది లేక పంచాయితీ కార్యాలయానికి వెళ్ళే దారిలో వంట వార్పు నిర్వహించారు. కాగా గ్రామస్థులు వంటవార్పు తో పాటు అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టిన స్పందించకపోవడంతో మంగళవారం రాత్రి మహిళలతో సహ ఇసుక లారీల అడ్డుకొని బైఠాయించారు.

# సామాన్యులకు వరం

## ఉచిత వైద్య శిబిరాలు...

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

వైద్య చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లలేక సతమతమయ్యే సామాన్య ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఇండియన్ మెడికల్



అసోసియేషన్ కార్యదర్శి ప్రముఖ ఫిజీషియన్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఉడుగుల సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం జన వికాస ఆధ్వర్యంలో జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పెద్ది కుమార్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇటలీ దేశంలోని కేథలిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలాన్ కి చెందిన ఆల్బర్తో, ఫ్రాన్సిస్కా లు అనే ఇద్దరు విద్యార్థులు తమ ఇంటర్ షిప్ కోర్సులో భాగంగా ఇల్లందకుంట లో జరిగిన ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి ప్రజల ఆహారపు అలవాట్లను వైద్యుల గురించి సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ చైతన్యవంతమై వంటిల్లును వైద్యశాల గా మార్చాలని, మహిళల సాధికారిక వల్లనే దేశం అభివృద్ధి చెందు తుందని అన్నారు. బాలవికాస సీనియర్ అసోసియేట్ రమ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో ఎన్నడూ ఆసుపత్రి ముఖం చూడని వాళ్ళు కూడా వైద్య శిబిరాలో వైద్య పరీక్షలు చేయించు కోవడం పట్ల ఆమె హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఇటలీ విద్యార్థు లను వైద్యులను పెద్ది కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కో ఆర్డినేటర్ ఆసియా, సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిఆర్వోలు హరీష్, దేవేందర్, సిబ్బంది మమత , అనురూప, అజీత్, మహేష్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు సీజ్ చేసిన ఇసుక వేలం....

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 439, 222 లలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఉన్న 231 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక నిల్వలను ఈ నెల 1,4 తేదీలలో సీజ్ ఇసుకను నేడు వీణవంక మండల తహశీల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మండల తహశీల్దార్ అంబటి రజిత మంగళవారం తెలిపారు. ఆసక్తి గల వారు ట్రిప్పు రూ. 1800 చొప్పున చెల్లించాలని, వేలంలో పాల్గొనే వారు 20 వేలు ధరవాతు చేయాలని, వేలం దక్కించుకున్న వ్యక్తులు మొత్తం డబ్బులు చలాన్ రూపంలో చెల్లించాలని ఆమె వివరించారు.

# లబ్ధిదారులకు త్వరితగతిన ఇళ్లు అందించాలని కలెక్టర్ కు వినతి

**కమలాపూర్, ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో కమలాపూర్ మండలంలోని ఇందిరమ్మ గృహాల నిర్మాణ ప్రగతి గురించి చర్చించారు. పైలట్ ప్రాజెక్టు



కింద దేశరాజుపల్లిలో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు కలెక్టర్ ని ఆహ్వానించారు. అదే విధంగా కమలాపూర్ మండలంలో నిర్మించిన 450 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద పెండింగ్ లో ఉన్న మౌళిక వసతులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, పోతనవేని రాజ్ కుమార్, ఈజ్జిగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

గర్రెపల్లి పిహెచ్‌సి ఆకస్మికంగా తనిఖీ

సుల్తానాబాద్,ప్రభాతవార్త :

రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు,ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ఫార్మసి విభాగంలో అందు బాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు,



పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. గర్రెపల్లి పిహెచ్‌సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ , మలేరియా, చికెన్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు,తదితరులుపాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## టిఎస్‌కెసి ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త:




గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెద్దపల్లి, గోదావరిఖని, మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు టిఎస్‌కెసి ఆధ్వర్యంలో సోహం అకాడమీ సౌజన్యంతో రోబోటిక్స్ పై శిక్షణా శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గజె కిషన్ ఓజా, పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విభాగాధిపతి ఎం.ఎ.శుకూర్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణల ద్వారా విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లోని జ్ఞాన సమర్థనే కాకుండా దాని వినియోగ, విశ్లేషణ, అన్వయ సమర్థ్యాలను పరిపూర్ణంగా పెంపొందించుకోగలుగుతారని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలు, హార్డ్ వేర్ అంశాలు, ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణం వంటి కీలక అంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సోహం అకాడమీ శిక్షకులు సంతోష్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌కెసి కో ఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, టిఎస్‌కెసి మెంటర్ పి.ఉషారాణి ఉన్నారు.

## సిఐటియులో సింగరేణి ఆర్జీ I ఎస్అండ్‌పిసి కార్మికుల చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త:





గోదావరిఖనిలోని శ్రామిక భవన్ సిఐటియు కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆర్జీ 1 ఎస్అండ్‌పిసి కార్మికులు సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా వారికి యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సంస్థ వ్యాప్తంగా బలపడుతుందని అన్నారు. గత నెలలో మందమర్రి బ్రాంచ్‌లో వివిధ గనులలో పెద్ద ఎత్తున కార్మికులు చేరారని, మరింత మంది కార్మికులు భవిష్యత్తులో చేరేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. నిరంతరం సిఐటియు వారికి అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. యూనియన్‌లో చేరిన వారిలో కె.సమ్మయ్య,జి.స్వర్ణాకర్,పూర్ణచందర్, రామగిరి శ్రీనివాస్ తదితరులు న్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.నాగరాజు గోపాల్, ఎరవెల్లి ముత్యం రావు, ఆరేపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, డి.కొమురయ్య, ఎస్అండ్‌పిసి ఫిట్ సెక్రటరీ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎస్.రవీందర్ తదితరులున్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రంగంపల్లిలోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణం రంగంపల్లిలోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్‌లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పిహెచ్‌సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్‌సిడి రోగులకు ప్రతి నెల మందులు సరఫరా చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్, సంక్షేమాధికారులతో పర్సనల్ మేనేజర్ సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన విషయాలపై పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి పర్సనల్ అధికారులు, సంక్షేమాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగుల గురించి, సిఎంపిఎఫ్ నామినేషన్ల పెండిరగ్, కారుణ్య నియామక ఉద్యోగాలు, టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాధికారులతో చర్చించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు, పెన్షన్ సంబంధిత సమస్యలు, ట్రాన్స్ ఫర్, విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులకు సంబంధించిన కౌన్సెలింగ్ వివరాలు, హాజరు శాతం పెంచేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, సిఎంపిఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియామకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబంధించిన, ఆర్జీ 1లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్‌కు సంబంధించిన, ఉద్యోగుల సంక్షేమ సదుపాయాలు, బెన్ ఫిట్స్ గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో డివైపిఎం వేణు, సీనియర్ పిఒలు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, సంక్షేమాధికారులు రవీందర్, గణేష్, నాగరాజు, శ్రీనివాస్, సాయి నిహాల్ తదితరులున్నారు.

## ఆర్జీ Iలో ఎగ్జిక్యూటీవ్ క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జిఎం కార్యాలయంలో ఎగ్జిక్యూటీవ్ క్వార్టర్ కౌన్సెలింగ్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్ హాజరై కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎస్‌సి, ఓబ్లీ, ఎంజిఆర్ తదితర క్వార్టర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 17 క్వార్టర్‌లకు గాను 24 మంది దరఖాస్తు చేసుకోగా, 7 క్వార్టర్‌లను కౌన్సిలింగ్ ద్వారా ఇచ్చారు. క్వార్టర్‌లను అర్హత, గ్రేడ్, పదవీ, సీనియారిటీ ప్రతిపాదికన కేటాయించినట్లు ఎస్ఓటూజిఎం ఆంజనేయప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒలు హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు డ్రెస్ కోడ్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఇటీవల సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులకు ప్రవేశ పెట్టిన డ్రెస్‌కోడ్‌ను ఆర్జీ 1 పరిధిలోని ఆర్‌సిసి సెక్టార్ 1లో సివిల్ డిజిఎం కెడిఎన్ వరప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి 2 సంవత్సరాలకు ఒక సారి 2 డ్రెస్సుల చొప్పున ఇవ్వడం జరుగుతుందని, అందరు కూడా తప్పని సరిగా యూనిఫారంలు ధరించి విధులకు హాజరు కావాలని, అలాగే విధుల్లో క్రమశిక్షణతో, అంకితభావంతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్, ఎఐటియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ బొల్లి శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, ఎ.శంకర్, బి.రామక్రిష్ణ రెడ్డి, కె.బుచ్చయ్య, పి.శ్రీనివాస్, టి.రవి తదితరులున్నారు.

## నానో యూరియాతో తక్కువ ఖర్చు తగ్గడమే అధిక దిగుబడులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని కుక్కలగుడూర్ గ్రామ రైతు గుండ్రా అజయ్ పత్తి క్షేత్రంలో వ్యవసాయ శాఖ అధికారి ప్రమోద్ కుమార్ నానో యూరియాపై క్షేత్ర స్థాయి అవగాహన కల్పించారు.నానో యూరియాతో మెరుగైన పంట నాణ్యత, అధిక దిగుబడి లభిస్తుందని తెలిపారు. రైతులు నూతన నానో యూరియా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుక్కలగుడూర్ గ్రామ డీలర్లు, అభ్యుదయ రైతులున్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారం

దుష్టాచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.



**కోరుట్ల, ప్రభాతవార్త :** బనకచర్ల ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , కేటీఆర్ ,హరీష్ రావులు చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని, కేవలం వారి పార్టీ కొరకు వాళ్ళ యొక్క సొంత రాజకీయం కోసం ఈ యొక్క ప్రాజెక్టు అంశం ముందు పెట్టి ప్రాంతీయ వివాదాలు సృష్టించి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ రాకూడదని దురుద్దేశంతో పనికట్టుకొని ప్రచారం చేస్తున్నారని టిడిపి మానకక ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అంటివి ఇచ్చినవా, లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మీ హయాంలో కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అని చెప్పేసి మాటిచ్చివని, అసెంబ్లీ సాక్షి గా ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తా అని దొంగ మాటలు చెప్పి, ఏ ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ జీవితాలతో ఆడుకొని, తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అని తెలిసి కూడా పది సంవత్సరాలు మీరు పాలించిన రాష్ట్రంలో అప్పులను పెంచేసి ఈరోజు అప్పు యొక్క అంశం పక్కన పెట్టేసి ఈరోజు బనకచర్లపై అబద్ధం ప్రచారాన్ని మానుకోవాలని తీవ్రంగా ఖండించారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు తెలంగాణలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అలాగే రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న కృష్ణా నదుల నుండి ప్రతి ఏట దాదాపు 300 టిఎంసి నీరు వృధాగా సముద్రం పాలవుతుందని, ఆనాడు రీడిజైనింగ్ పేరుతో ఇంజనీరింగ్ అవతారం ఎత్తిన కేసీఆర్ నేటి ప్రజలకు ఏమని సమాధానం చెప్తాలన్నారు. అభివృద్ధిలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారు పలు సందర్భాల్లో తన ఆకాంక్షను వెల్లడించిన మాట తెలంగాణ ప్రజలు మరిచిపోవద్దని, ఇలాంటి స్వార్థ రాజకీయ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మ వద్దని, అలాగే రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించి ఎవరికి రావాల్సిన వాటి వారికి కేంద్ర ఇవ్వనప్పుడు మాట్లాడాలి తప్ప పని పట్టుకొని ప్రతిరోజు ఇదే అంశంపై పలుమార్లు అబద్ధం ప్రచారం చెబుతూ రాజకీయంగా వాడుకోవడం కేసిఆర్ కుటుంబం కి అలవాటుగా మారిం దన్నారు. ఇకనైనా అబద్దాలు మాట్లాడ వద్దని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేయాలని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు ఎండి రఫీ యుద్దీన్ ,బాలే మారుతి, మహాదేవ్ ,తెలుగు యువత నాయకులు సందీప్, సిద్దు, జగదీష్, ఆసిఫ్ ,నదీమ్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం

బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** మహా సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమం చొప్పదండి రూరల్ శాఖ ఆధ్వర్యంలో దేశాయిపేట గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలు నట్టేట ముంచిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు నిరుద్యోగ భృతి ఇవ్వలేదు, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వలేదు , రైతు రుణమాఫీ చేయలేదు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదు, 4000 రూపాయలు పెన్షన్ ఇవ్వలేదు నీ విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లలో 1,60,000 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని గుర్తు చేశారు అదేవిధంగా కిసాన్ సన్మాన్ నిధి ద్వారా చిన్న సన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు కిసాన్ సన్మాన్ నిధి పథకం ప్రపంచంలోనే గొప్ప పథకామని గుర్తు చేశారు ఇంటింటికి బిజెపి గడపగడపకు బిజెపి అనే ప్రోగ్రాం ద్వారా ప్రజల దగ్గరికి వెళుతున్న తరుణంలో ప్రజల నుండి అద్భుతమైన స్పందన విశేషమైన స్పందన వస్తుందని గుర్తు చేశారు రేషన్ బియ్యంకి కేంద్ర ప్రభుత్వం 38 రూపాయలు ఇస్తుందని పది రూపాయలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మేమే బియ్యం ఇస్తున్నామని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలోనే నాలుగు ఆర్థిక వ్యవస్థగా మారిందని గుర్తు చేశారు విళినిబిళీ ద్వారా చొప్పదండి మండలంలో రెండు కోట్ల నిధులు ఇచ్చామని గుర్తు చేశారుఈ కార్యక్రమంలో దేశాయిపేట తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, 126 బూత్ అధ్యక్షులు కనకం శ్రీనివాస్, అశోక్, ఊరెళ్ళ వెంకటేశం సుద్దాల గణేష్ పచ్చిమట్ల వెంకటేష్ కందుల తిరుపతి కళ్లెం భాస్కర్ రెడ్డి , శశిధర్ మోర ప్రభాకర్ ,గొడుగు నరసయ్య, ఊరెళ్ళా తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మాజీ కౌన్సిలర్ రాధ మృతి

అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎక్కలదేవి రాధ మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని ఆమె స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. జువ్వాడి వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.

# తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

**చిట్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త** బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా అని ఏ సి డి పి ఓ వెంకటమ్మ అన్నారు. మంగళవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు వరమని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత తల్లికి బిడ్డకు ఎంతో సురక్షితమని, తల్లులు పౌష్టికఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, అంగన్వాడి టీచర్ దాడి అరుణ, అపర్ణ, శోభరాణి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000 గా ఇవ్వాలి

**చిట్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చిన



విధంగా వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పెన్షన్ 6000, చేయూత పెన్షన్ దారులను 4000 గా హామీ ఇచ్చారని, ఈనెల ఓటు వేయండి వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకోండి అని హామీ ఇచ్చి 20 నెలలు దాటిన ఒక రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. ఈనెల 11న వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మహాసభను చిట్యాల లో నిర్వహిస్తున్నట్లు, ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మునుగోడు ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, రాష్ట్ర నాయకుడు హైమత్ ఖాన్, ఎంఆర్పిఎస్ నార్కట్పల్లి మండల ఇన్చార్జ్ ఎరసాని గోపాల్ మాదిగ, చిట్యాల మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు సామ రవీందర్ రెడ్డి, తుమ్మల లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.




# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సమక్షంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం వేడుకల్లో భాగంగా స్వామివారికి పుస్తె మట్టెలు పట్టు వస్త్రాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు .స్వామివారి కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు .కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు యన్న మునీందర్,నలుమాచు రామకృష్ణ, కత్తి రమేష్, పోరండ్ల భాస్కర్ ,పూసాల భూమేష్ ,పిట్టల మల్లేశం, గుర్రం సమ్మిర్ రెడ్డి ,పిల్లి సాయి చందు, చల్ల శివారెడ్డి ,చీకట్ల లచ్చయ్య ,డోలక్ రాజు , శెట్టిపల్లి దామోదర్, పోతురాజు, శేఖర్,పూదరి లక్ష్మయ్య, పూదరి రాములు, గోపాల్ రెడ్డి, అలస లక్ష్మీనారాయణ, పిట్టల సత్యం వడ్లకొండ శ్రీనివాస్ ,యామ రమేష్ మహేష్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ రెండో వర్ధంతిని విజయవంతం చేయాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో ఈనెల 8న ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ రెండవ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రామచ భరత్ పిలుపునిచ్చారు. ఈనెల 8 నాడు హుజురాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్ లో జరగనున్న ప్రజాయుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి సభకు ప్రజలు వేలాదిగా గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులచే గద్దర్ కు ఆటపాటల రూపంలో నివాళి కార్యక్రమం ఉంటుందని, అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి సిటి కన్వెన్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున కళాకారులు గద్దర్ ఆటపాటలతో ర్యాలీగా వెళతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, గాయకులు, మేధావులు, ప్రజా సంఘాల నేతలు, గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భరత్ విజ్ఞప్తి చేశారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రభాతవార్త కొనరావుపేట:





ఎరువులు, పురుగు మందుల దుకాణాల నిర్వాహకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణం, గౌరీ శంకర్ ఫెర్టిలైజర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సెంటర్లు, గోదాములలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉండాలి.. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలను ముందుగానే తెప్పించి అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారో దానికి అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియా అధిక వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు వ్యవసాయ అధికారులు, దుకాణాల నిర్వాహకులు వివరించాలని ఆదేశం చారు. యూరియాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై వివరించాలని తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక వేళ యజమా నులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,సీసీటీవీ కెమెరాలు లేని గోదాములలో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు చేసిన గిరిజన యువతులు

రుద్రంగి ప్రభాత వార్త:



వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకుంటూ మంగళవారం రుద్రంగి మండలం బడితండా గ్రామంలో గిరిజన యువతులు, మహిళలుసేవాలాల్, మేరమ్మ, హనుమాన్ ఆలయాల్లో ఇంటింటి నుండి బిందెలతో నీళ్ల తీసుకుపోయి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గిరిజనాయకులు మాట్లాడుతూ వర్షాలు ముఖం చాటేశాయని, కోటి ఆశలతో విత్తులు నాటిన రైతన్నలు ఆకాశంకేసి చూస్తున్నారన్నారు. వరణుడు కరుణించి వర్షాలుసమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ వివాహం కాని యువతులు ఇంటింటి నుండి బిందెలతో నీళ్ల తీసుకుపోయి సేవాలాల్,మేరమ్మ, హనుమాన్ ఆలయాల్లో జలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు వనభోజనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీచెర్మన్ మధన్ నాయకులు రాందాస్, మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

### ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య

చందుర్తి,ఆగస్టు 05 : ప్రభాతవార్త:



తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చిన్నారులకు తల్లిపాలు శ్రేష్టమైనవని ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య అన్నారు. చందుర్తి మండలం తిమ్మాపూర్, రామన్నపేట, ఆశిరెడ్డి పల్లె గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలల నుండి ఏడవ నెల ప్రారంభమైన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమంతో పాటు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలింతలు అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం ప్రతిరోజు అంగన్వాడి కేంద్రం కు వచ్చి తీసుకోవాలని తల్లులకు సూచనలు చేశారు. 3 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందరూ అంగన్వాడి కేంద్రాలలో విద్యను అభ్యసించాలని కోరారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి శంకరమ్మ అంగన్వాడీ ఉపాధ్యాయులు మంగ, మంగాదేవి, గంగజల మంజుల, తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## పట్టు పరిశ్రమతో అధిక లాభాలు

చందుర్తి,ఆగస్టు05 : ప్రభాతవార్త:

పట్టు పరిశ్రమతో రైతులు మంచి ఆదాయం పొందవచ్చని జిల్లా పట్టుపరిశ్రమ అధికారి జగన్ అన్నారు, చందుర్తి మండలం మల్యాల,దేవుని తండా, లింగంపేట ,జోగాపూర్ కిష్టంపేట, నర్సింగాపూర్ గ్రామాల రైతులకు పట్టు పరిశ్రమపై మైసూర్ లోని సిఎస్బి , సిఎస్ఆర్టిఐ శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లికార్జున, డి. బైవోల్టైన్ పట్టు పురుగుల పెంపకం, తెలంగాణలో రైతుల ఆర్థిక స్థితి మెరుగుదల లో దాని ప్రభావం, నాణ్యమైన పట్టు కాయలు ఉత్పత్తికి సంబంధించిన పద్ధతులపై అవగాహన సదస్సు మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తూ పట్టు పరిశ్రమను ప్రోత్సహిస్తోందన్నారు. తక్కువ శ్రమతో అతి తక్కువ రోజుల్లో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని పేర్కొ న్నారు. మల్బరీ సాగువైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు,ఈ కార్యక్రమంలో రైతులు ఉన్నారు.



## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి

ప్రభాతవార్త కొనరావుపేట:



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి, మర్తనపేట, సుద్దాల, నిమ్మ పెల్లి తదితర గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గురుపాలు పట్టిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని అన్నారు. తల్లిపాల పోషక విలువలపై పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ కోటగళ్ల శారద సునీత, శారద, మరియా, నరసమ్మ, గౌరీశ్వరి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో మీసేవ సెంటర్ల పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ అంటూ అభ్యర్థుల అనుమానం కలెక్టరేట్లో బాధితులు ఫిర్యాదు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో నిర్వహించిన మీసేవ సెంటర్ల పరీక్ష పత్రం లీక్ అయిందంటూ పలువురు అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో బాధితులు ఫిర్యాదు చేశారు. 2025 జూన్ 30న జిల్లాలోని 7 మీ సేవా కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అర్హత పరీక్షలు నిర్వహించగా, దాదాపు 226 మంది నిరుద్యోగులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అందులో జగిత్యాల అర్బన్ మీ సేవా సెంటర్ కోసం పరీక్షకు హాజరైన ఓ అభ్యర్థి కేవలం పది నిమిషాల్లో పరీక్ష రాసి అత్యధిక మార్కులు వచ్చాయని తెలిపారు. ఫలితాలు వెల్లడైన రోజు కూడా సదరు అభ్యర్థి అందుకు సంబంధించిన సెక్షన్ ఆఫీసులో సుమారు రెండు గంటలకు పైగా కూర్చున్నాడనితెలిపారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తే ఈ విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని మరోసారి పరీక్షలు నిర్వహించాల్సిందిగా కోరారు.

## కనగర్తిలో టిబి పరీక్షలు

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట మండలం కనగర్తి లో మండల వైద్యాధికారి వేణుమాధవ్ ఆధ్వర్యంలో టీబీ వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతకు జ్వరం తగ్గకపోవడం అలసట ఆకలి లేకపోవడం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు టీపి నిర్ధారణ అయితే వారి పోషణ ఆహార నిమిత్తం 6 నెలల వరకు వెయ్యి రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు ఈ వ్యాధి నయం అయ్యేవరకు ప్రభుత్వమే మందులు అందజేస్తుందని అన్నారు. వైద్య సిబ్బంది మెర్సీ రషీద్ జత్య తదితరులు పాల్గొన్నారు

## 1611 ఇళ్ల నిర్మాణాలకు రూ.52 కోట్లు నిధుల విడుదలకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద టి ఆర్ నగర్ లో ఇళ్ల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే.వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరు కి గాను గతంలో సీఎం రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ ను నివేదిక కోరగా,ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోసారి మంగళ వారం సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు.



# సమ్మె హక్కును కాలరాస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

మైటెంక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

అధికార ముసుగులో కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ సమ్మె హక్కును గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు కాలరాస్తున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో మంగళవారం యూనియన్ బ్రాంచ్ సమావేశంలో కార్మికులు ఆందోళన చెందుతున్న సమ్మెపై బ్రాంచ్ కమిటీ సభ్యులు స్పందిస్తూ మాట్లాడారు. జ్యులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మికులు ఆందోళనకు గురికావద్దని అన్నారు. తల్లి లాంటి సింగరేణి సంస్థను కాపాడుకోవ డానికి, కార్మికుల హక్కులను సంరక్షించుకోవడా నికి సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కార్మికులు ఇటువంటి విధానాలకు దూరంగా ఉండి కార్మికులందరూ ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కోరారు.



జెఏసి పక్షాన అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు మద్దతు ఇచ్చి సమ్మె అనంతరం సమ్మె రోజున రెస్ట్ చేంజ్ చేయాలని గుర్తింపు,ప్రాతినిధ్యసంఘా లు యాజమాన్యంతో సంప్రదింపులు మేము జరిపాము అంటే మేము జరిపామని ఒకరి మీద ఒకరు ఈ గొప్ప పని మేమే చేశామని చెప్పుకుంటూ రెస్టును సమ్మె రోజు పెట్టించడం వల్ల కొంతమందికి ఆర్థికంగా లాభం జరిగినప్ప టికీ, సమ్మె ప్రాముఖ్యతను మరిచి కొంతమంది నాయకులకు కార్యకర్తలకు రెస్టు చేంజ్ చేసి మిగిలిన 90 శాతం మంది కార్మికులను ఆందోళనకు గురి చేయడం సరికాదని అన్నారు. సమ్మె చేయకుండా డ్యూటీ చేసిన వారికి, సమ్మె రోజు రెస్టు పెట్టుకున్న వారికి తేడా ఏముందని, కార్మికులు వ్యతిరేకిస్తున్న విధానం భవిష్యత్తులో సమ్మె హక్కును, కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా ఈ ఘటన సింగరేణి కార్మికులలో అయోమయ పరిస్థితిని కల్పించిందని అన్నారు. కార్మికుల జీతం చిట్టీలు బయటకు వచ్చే వరకు కూడా ఈ విషయం చాలా మంది కార్మికులకు తెలియకపోవడంవిడ్డూరమని,భవిష్యత్తులో కార్మి కుడికి కార్మికుడికి మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగాఈ ఘటన ఉందని, కార్మికుల హక్కుల ను, సంస్థను కాపాడుకునే విధంగా ఆలోచనలు ఉండాలే తప్ప ఇటువంటి తప్పుడు ఆలోచనలను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో నాయకు లు కుంట ప్రవీణ్‌కుమార్, ఉల్లి మొగిలి, సంపత్, రాంప్రసాద్, భూమయ్య, విజయ్‌కుమార్, లక్ష్మీరా జం, నరసాంబరావ్, వెంకటనరసయ్య, సారంగం, వినేష్, రాజేందర్, కిషోర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## మంథని ఎంపీఓ గా అనిల్ రెడ్డి

మంథని ,ప్రభాతవార్త:



మంథని మండల పంచాయితీ అధికారిగా వెన్నపరెడ్డి అనిల్ రెడ్డి నియమితులయ్యారు. జూలపల్లి మండలం నుండి బదిలీ అయి మంథని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ )గా ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు.

## నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

కుటుంబసభ్యులకు ప్రశంస పత్రం, జ్ఞాపిక అందజేత

రామగిరి ,ప్రభాతవార్త:



మండలంలోని కల్వచర్ల గ్రామ నివాసి జాపతి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. తన కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను కంటి చూపు లేని వారికి దానం చేయడం కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ,సదాశాయ ఫౌండేషన్ సహకారంతో సేకరించి హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కి పంపించారు. దానికి సంబంధించిన ప్రశంసా పత్రం, జ్ఞాపికను వారి కుటుంబానికి మంగళవారం అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్ మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి, వాటిని కాల్చివేయడం లేదా చనిపోయిన తర్వాత వాటిని పాతిపెట్టడం ద్వారా మనం దానిని వృథా చేయకూడదు. లక్షలాది మంది భారతీయులు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారని, నేత్రదానం ద్వారా మాత్రమే దాన్ని నయం చేయవచ్చన్నారు. కంటిలోని దెబ్బతిన్న కార్నియాను ఆరోగ్యకరమైన కార్నియాతో భర్తీ చేయడం ద్వారా కార్నియల్ అంధత్వంను తగ్గించవచ్చు. ఇది నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయం అని అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్, శేఖర్ ,కూతురు రమ తోపాటు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, వెంకటరమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శాత్రాజ్‌పల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు హర్షనీయం

మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు

మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని శాత్రాజ్‌పల్లి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయడం హర్షనీయమని మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు అన్నారు. రూ.3.40కోట్లతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు మంజూరు చేయించడం పట్ల రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కేంద్రంలో మంగళవారం మంత్రి శ్రీధర్‌బాబు చిత్ర పటానికి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి నాగినేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ ఏర్పాటుతో ఐదు గ్రామాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు. అప్పుడున్న పాలకులు ఈ గ్రామాలను విస్మరించి, శాత్రాజుపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి శ్రీధర్‌బాబు శాత్రాజుపల్లి గ్రామ అభివృద్ధికి దృష్టి సారించారని, ఇందులో భాగంగానే సబ్ స్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని అన్నారు. మంథని నుంచి ఓడేడు వరకు రోడ్డు నిర్మాణంకు 60కోట్లతో మంజూరు చేయించి, సెంట్రల్ లైటింగ్‌తో పనులు ప్రారంభించనున్నారని తెలిపారు. మంథని నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా మంత్రి శ్రీధర్‌బాబు అహర్నిషలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్, ముత్తారం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొలినేని బుచ్చం రావు, మాజీ సర్పంచ్‌లు తాటిపాముల వకులారాణి శంకర్, రాపల్లి రామన్న, మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ చారి, సుదాటి సంపత్ రావు, గుజ్జ లింగారావు, మహిళా నాయకురాలు పారునంది ధనలక్ష్మి, దాసరి చంద్రమౌళి గౌడ్ తదితరులున్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘనంగా సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పెద్ద తల్లి పర్యటన సందర్భంగా సుల్తానాబాద్ లో ఆయనకు బిజెపి నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వాగతం పలికి గజమాలవేసి ఘనంగా సన్మానించారు. ప్రవీణ్ కుమార్ రాజు రహదారి వెంట జెండాలు కట్టి నాయకులకు, కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ చిహ్నామైనటువంటి కమలం పువ్వు పిన్నులను బహుకరించారు.

## ఎఐఎస్‌బి సభ్యత్వ నమోదు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఎఐఎస్‌బి) సభ్యత్వ నమోదు మంగళవారం జిల్లా కన్వీనర్ ఈర్ల రామచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే రాజకీయాన్ని అలవర్చుకోవాలని, నిరంతరం విద్యా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన సూచించారు. 1951 జూన్ 25వ తేదీన కలకత్తా నగరంలో ఆవిర్భవించిన అఖిల భారత విద్యార్థి బ్లాక్ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ఏర్పడిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అనుబంధ సంఘమైన ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ నిరంతరం విద్యా సమస్యలతో పోరాటం జరుపుతూనే ఉంటుందని, ఎక్కడ విద్యార్థికి అన్యాయం జరుగుతుందో అక్కడ ముందుండి పోరాటం చేసే ఏకైక విద్యా సంఘం ఎఐఎస్‌బి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రణయ్, ఆరేపల్లి సత్యనారాయణ, శ్యామ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముందస్తుగా అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి మాట్లాడుతూ తేది: 11.08.2025 రోజున జరగబోవు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి ఒక్కో ఉపాధ్యాయుడు, అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ముందస్తు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మధుసూదన్, సిహెచ్ఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మీ ,హెచ్ వి,ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న ధర్మకర్త రాజారాం కు ఘన సన్మానం

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీర్థాల రాజారాం పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ధర్మకర్తగా ఎంపికైనందున మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్నస్వామి ఆధ్వర్యంలో తీర్థాల రాజారాం కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో రావికంటి రవి, గోలి చంద్రమౌళి, రామినేని సునీల్, చెరుకు రాజు, గోపతి ఎల్లయ్య, గోపతి మల్లయ్య, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలి

## -బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బిరుదుల లక్ష్మణ్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ నక్క గంగారం అధ్యక్షతన గొల్లపల్లి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ హాజరయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఎస్పీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మాటలతో మభ్యపెడుతూ కాలయాపన చేస్తుంది తప్ప ఇచ్చిన హామీలు అమలు మరిచారని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మరోసారి మోసం చేస్తుందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రానున్న స్థానిక



సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో బీఎస్పీ పోటీ చేస్తుందని బహుజన రాజ్య స్థాపన కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మద్దతు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కోశాధికారి కళ్లేపెల్లి తిరుపతి, నాయకులు మీసాల పోచయ్య, బోనగిరి లక్ష్మణ్, బోనగిరి అంజయ్య, సీపెల్లి పోచయ్య , బెక్కెం అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల, తుమ్మెనాల, రాయ పట్నం తదితర పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లతోపాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే



మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల్ని ఎమ్మెల్సీల దృష్టికి తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు బండి మహేష్, కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్ తదితరు లున్నారు.

# ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

కోనరావుపేట ప్రభాతవార్త:

కోనరావుపే ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అన్నారు . కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం ద్వారా విశ్వ దర్శనీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు !! విత్తనాలు దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు అందు బాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకా ణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు



పలకాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యాజమాన్యం పై చీటింగ్ కేసులు నమోదు చేయాలి

## -జగిత్యాలలో అనుమతులు ఇస్తే ఉద్యమిస్తాం
## -డీఈవోకి ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదు

జగిత్యాల అర్బన్, ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం లోని శ్రీ చైతన్య యాజమాన్యం పై చీటింగ్ కేసులు నమోదు చేయాలనీజిల్లా విద్యశాఖ అధికారీ కే రాము కి ఏఐఎస్ఎఫ్ నేతలు మంగళ వారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసోమవారం జగిత్యాల పట్టణం లోని ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదు నేపథ్యంలో ఎంఇఓ చంద్ర కళ పాఠశాల సీజ్ చేసారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మోసపోకుండా పాఠశాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని విద్యార్థులకు సరిపడ గదులు గ్రౌండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సరైన వసతులు లేవని లిఫ్ట్ పని చేయడం లేదనీ అన్నారు. ఆటస్థలం లేదు పక్కనే మజీద్ కూడా ఉంది ట్రాఫిక్ ఇబ్బందులు గురవుతుందన్నారు. బరువెక్కిన బ్యాగుల తో విద్యార్థులు 4 ఫ్లోరులు పైకి ఎక్కాలంటే ఎలా తల్లితండ్రుల కమిటిలు ఉండాలన్న నిబంధన ఉన్నపటికీ ఇవేవీ పట్టించుకోకుండా బేషరతుగా ఎటువంటి అనుమతులు లేకుండా 1 సంవత్సరం నుండి నడిచి పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వస్తున్నారనీ తక్షణమే స్పందించి చీటింగ్ కేసులు నమోదు చేయాలి అని అన్నారు .అనుమతులు అందిస్తే మేము మిగతా విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు భరత్, రామచంద్ర సంజయ్, ప్రేమ్ కుమార్, అసిఫ్, నరేష్, పార్థు, తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# పాఠశాల విద్యార్థులకు 48 వేల విలువగల క్రీడా దుస్తులు అందజేత

## -హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు, విద్యాభిమానులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని గుల్లకోటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 180 విద్యార్థిని ,విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిక్షణం విద్యార్థుల ఏదైనా మంచి చేయాలని పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని సంకల్పంతో విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు విషయాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, దాతలు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన దాతలు వారి, తల్లి సాన భీమమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు, సాన జయాకర్ అంజయ్య, మారుతి అలాగే మహాలక్ష్మి ్మ కన్స్ స్ట్రక్షన్స్, గణేష్ పవర్ లైన్స్, భద్రకాళి పోల్ ఫ్యాక్టరీ సాన రఘు రంజిత్ ,సుమారుగా 47394 విలువ గల క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా దుస్తులు ఇవ్వడం పట్ల, సంతోషంగా ఉందని అన్నారు, కాగా దాతలు విద్యార్థులకు క్రీడా దుస్తులు ఇవ్వడం పట్ల తల్లిదండ్రులు విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తు, విద్యార్థులకు ఏక రూప క్రీడా దుస్తులను దాతల చే అందించడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డినీ , ఉపాధ్యాయ బృందాన్ని పలువురు అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి నరేష్ ప్రశాంత్ మాలతి గ్రామస్తులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలలో గృహ సందర్శన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తల్లిపాల వారోత్సవాల లో భాగంగా గొల్లపల్లి అంగన్వాడి సెక్టార్



పరిధిలోని గుంజపడుగులో ని అంగన్వాడి కేంద్రాల లో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో 0 నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లల గృహ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ బాలింతలకు తీసుకునే ఆహారం గూర్చి వివరించారు. మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా అనారోగ్యానికి గురికాకుండా ఉంటారన్నారు. పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఇతర ద్రవపదార్థాలు అందించవద్దన్నారు. అంగన్వాడి టీచర్లు ఎల్లంకి మమత, కస్తూరి పద్మలు ఉన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిచేయాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఆగస్టు 15 నాటికి వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాల పై ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆగస్టు 15 నాటికి ప్రతి మండలంలో కేటాయించిన లక్ష్యాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో గ్రౌండ్ కావాలని, లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు



వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ లో ప్రతి గ్రామానికి సంబంధించిన వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, పీడీ హౌసింగ్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఎల్ పి ఓ లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి.. చలో ఢిల్లీ..

### -కాంగ్రెస్ నేత ఒడితల పిలుపుతో.. బయలుదేరిన పార్టీ శ్రేణులు..
### - రైలులో బిసిలే.. ఫ్లైట్‌లో బిసిలే.. జంతర్‌మంతర్ జరభద్రం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:






భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి సమగ్ర కులగణన జరిపిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల కుల నిష్పత్తులను నిష్పక్షపాతంగా సమగ్ర సర్వే పూర్తి చేసి ఏళ్ల తరబడి బిసి (బలహీన వర్గాలు) రాష్ట్రంలో 42శాతం ఉన్నారన్న విషయాన్ని తేటతెల్లం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బిసి కులాలతో పాటు సబ్బండ వర్గాల ప్రజల మన్నలను పొందింది. ఇళ్లు అలకగానే పండుగ కాదని.. భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలకు రాజకీయాలతో పాటు విద్య, ఉద్యోగ, ఉపాధి అనేక రంగాలలో ఇదే 42శాతం రిజర్వేషన్‌లను నికశ్చిగ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ అమోదం కొరకు పంపడం జరిగింది. ఇటీవల చేసిన కులగణన ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను నిర్వహించడానికి అన్ని రంగాలలో అమలు పర్చడానికి ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న బిల్లు ముసాయిదాను అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు దేశ రాజదాని ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతరమంతర్ వద్ద మూడు రోజుల పాటు ఈ నెల 5,6,7 తేదిలలో జరపతలపెట్టిన నిరసన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంతో పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు హలో బిసి.. చలో ఢిల్లీ.. కార్యక్రమానికి తరలిరావాలంటూ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం రాత్రి కొంతమంది బయలుదేరి ఢిల్లీ వెళ్లిపోగా, మరికొంత మంది మంగళవారం ఫ్లైట్‌లో ఢిల్లీకి వెళ్లిపోయారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కవ్వంపల్లి సత్యనారయణ, ఒడితల ప్రణవ్‌బాబు, పిసిసి మాజీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, దళిత సంఘాల నాయకుడు దొంత రమేష్, ఇల్లందకుంట దేవస్థానం ఛైర్మన్ ఇంగిలే రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, హుజురాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్‌లు ఉన్నారు. ఈ సంద ర్భంగా హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వే నిర్వహిస్తామని, బిసి వర్గాలకు న్యాయం న మకూరాం స్తా మని, ఇచ్చిన మాటకు



కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్వే నిర్వహించి ఆ 42శాతం బిసిలకు రిజర్వేషన్ అన్ని రంగాలలో అమలు జరిగే విధంగా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి చేసిన కృషి అనిర్వచనీయమని ప్రణవ్ కొనియాడారు. రాష్ట్ర నలుమూ లాల నుండి కాంగ్రెస్ పార్టీ బలగాలు బయలు దేరాయని, కరీంనగర్ జిల్లాతో పాటు హుజురాబాద్ నియోజకవ ర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి సుమారు రెండు వందల మందికి పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిసి సంఘాల నాయకులు ఢిల్లీకి కదిలివెళ్లిపోవడం జరిగిందని ప్రణవ్ ప్రభాతవార్తకు వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల అభ్యున్నతికి చిత్తశుద్ధితో 42శాతం రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మాణం చేసి గవర్నర్‌కు పంపినప్పటికి, అక్కడ తత్సా రం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం భారత రాష్ట్రపతి చేతులమీదుగా అమోదింపజేసి, తక్షణమే రిజర్వేషన్‌లను అమలు చేయాలని ప్రణవ్ డిమాండ్ చేసారు. బిసి నాయకులు, కులసంఘాల నాయకులు అశేశంగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్దకు తరలివస్తున్నారని, నాటి తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమాన్ని మరోమారు 7వ తేదిన ఋజువు చేయడం జరుగుతుందన్నారు. గత రెండు, మూడు రోజులుగా ఖాజీపేట రైల్వే స్టేషన్ నుండి, హైద్రాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి అటు రైళులో బిసిలే.. ఇటు ఫ్లైట్‌లో బిసిలే తరలివెళ్లడంతో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న మూడు రోజుల నిరసనలు జరభద్రం అంటూ ఆయన నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరిన రైలులోనే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ప్రయణించడం కొసమెరుపు. హుజురాబాద్ నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సే న్, బాలసాని రమేష్‌గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, సంపత్, పూదరి శివ, యండి అఫ్సర్, తడిక శ్రీకాంత్, అవుల సంపత్, దూడ శ్రీకాంత్, బోయిని హనుమాన్ ప్రసాద్, పంజాల అరవింద్‌గౌడ్‌లతో పాటు అనేక మంది కాంగ్రెస్ పార్టీ బిసి సంఘాల నాయకులు ఢిల్లీకి తరలివెళ్లారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై
# సిబిఐ విచారణ చేపట్టాలి

### -బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు
### -రాష్ట్ర అధ్యక్షునికి ఘనంగా స్వాగతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి, నాణ్యత లోపం పై సిబిఐ విచారణ చేపట్టాలని భారతీయ జనతా పార్టీ పదే పది డిమాండ్ చేస్తుందని ఇందులో ఎలాంటి అపోహాలు లేవని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. మంగళవారం పెద్దపెల్లి జిల్లా లో బిజెపి సమావేశానికి వెళుతూ మార్గమధ్యంలోని సుల్తానాబాద్ లో బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికినారు. బిజెపి కార్యాలయంలో కాసేపు ఆగి మీడియాతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ 42 శాతంపై బిజెపి మద్దతు తెలుపుతుందని, కొందరు బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకమని మాట్లాడడం పద్ధతి కాదన్నారు. బీసీ రిజర్వేషన్ కు సంపూర్ణంగా బిజెపి మద్దతు పలుకుతుందన్నారు. అనంతరం పట్టణంలోని స్థానిక చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి పెద్దపెల్లి బిజెపి సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

మల్లాపూర్ ప్రభాతవార్త:



మండలంపి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ పి.హెచ్.సి ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసి నమందులు (మెడిసిన్) అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు . సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, రోగి లక్షణాలు రికార్డు చేయాలని తెలిపారు. ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన ఆర్అండ్‌బి అధికారులు

### – వేములవాడ–కోరుట్ల రోడ్డు 600 మీటర్ల మేర బిటి రోడ్డు మరమ్మత్తులు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ–కోరుట్ల రోడ్డులో మరమ్మత్తుకు గురైన 600 మీటర్ల మేర రోడ్డును ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుంతల రోడ్డు తొలగించి మళ్లీ నూతన బిటి రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వేములవాడ–కోరుట్ల రోడ్డు మరమ్మ త్తుల వల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులకు స్పందించిన ఆర్అండ్‌బి శాఖ అధికారులు చెక్కపల్లి చౌరస్తా (0/4) నుంచి కోరుట్ల బస్ స్టాప్ (1/0) 600 మీటర్ల రోడ్డు గుంతలను పూర్తిగా తొలగించి బిటి రోడ్డు వేసేందుకు చర్యలు చేపట్టారు.



## ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి :జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే



ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యుఐడిఏఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు సీఐ సుబ్బారెడ్డి

**ట్రాక్టర్ ఓనర్లు,డ్రైవర్లకు అవగాహన కల్పించిన. సిఐ, తహసిల్దార్, ఎస్సై**

**ఓదెల, ప్రభాతవార్త:**



అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని సిఐ సుబ్బారెడ్డి, తాసిల్దార్ ధీరజ్ కుమార్ , ఎస్సై రమేష్ లు పేర్కొన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ఓనర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ట్రాక్టర్లను సురక్షితంగా నడపడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం, ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్, తదితరాంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ సీఐ



సుబ్బారెడ్డి అలాగే ఓదెల మండల తహసిల్దార్ ధీరజ్ కుమార్ హాజరై ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ అతివేగంగా జాగ్రత్తగా నడపకూడదని సూచించారు. టాక్టర్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఇన్సూరెన్స్, డ్రైవర్స్ కి తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని మైనర్ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు నిరుపేద కుటుంబాలకి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేసేవారు అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఇసుక సరఫరా చేయకూడదని, అక్రమంగా ఇసుక ను తరలించి అధిక లాభం కోసం ఇసుక డంపులని ఏర్పాటు చేసి తర్వాత అధిక డబ్బులు వసూలు చేసి ఇసుక సరఫరా చేయకూడదు అన్నారు. చట్టవ్యతిరేకంగా అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడ్ తో సరఫరా చేయకూడదు అని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే తాసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఇసుక రవాణా అనేది ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే సరఫరా చేయాలని ఓదెల మండలంలో ట్రాక్టర్ లోడుకు ఇసుకకు గరిష్టంగా 1150 రూపాయలు మాత్రమే తీసుకోవాలని ప్రభుత్వాదేశాలను అతిక్రమిస్తే మొదటిసారిగా ఫైన్ 25,000 రెండవసారి ట్రాక్టర్ సీజ్ చేయబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్లు ఓనర్స్ మాజీ మండల వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్, జాగిరి కిషోర్ గౌడ్, శెట్టి అలోజి దూలం సదానందం లతో పాటు 150 మంది ట్రాక్టర్ ఓనర్లు , డ్రైవర్లు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లాను రోల్ మోడల్‌గా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ముఖ హాజరు

**తెలంగాణ మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్, రాష్ట్ర విద్యా పరిశీలకులు ఎన్‌వి.దుర్గా ప్రసాద్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




ముఖ హాజరులో పెద్దపల్లి జిల్లాను రోల్ మోడల్‌గా తీసుకొని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిందని తెలంగాణ మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్, రాష్ట్ర విద్యా పరిశీలకులు ఎన్‌వి.దుర్గా ప్రసాద్ అన్నారు. పెద్దపల్లిలోని జిల్లా ఫరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో జరిగిన ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్, పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలతో జరిగిన రివ్యూలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు తమతో పాటు విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరుపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రతి రోజు వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. జిల్లా విద్యాధికారి డి.మాధవి మాట్లాడుతూ విద్యా శాఖలోఉపాధ్యాయులతోపాటు విద్యా శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ ముఖ హాజరుతోపాటు విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్లానింగ్ అధికారి మల్లేశం గౌడ్‌తో పాటు పలువురు మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంక్షేమానికి బిజెపి మేనిఫెస్టోలో చోటు కల్పించాలి

**బీహార్ తరహా రూ.15వేల పెన్షన్ ఇవ్వాలి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడికి డబ్ల్యూజెఐ వినతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జర్నలిస్టు సంక్షేమానికి బిజెపి మేనిఫెస్టోలో చోటు కల్పించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావును వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజెఐ) వినతి సమర్పించారు. మంగళవారం పెద్దపల్లికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావును కలిసిన డబ్ల్యూజెఐ రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ ఆధ్వర్యంలలో బృందం కలిసి వినతి అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు రూ.15వేలు ప్రతినెలా పెన్షన్ ప్రకటిస్తూ బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి బీహార్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రూ.6వేల నుండి పెన్షన్‌ను రూ.15వేలకు పెంచడం, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి రూ.15లక్షల ఆర్థిక సహాయంతోపాటు నామినికి రూ.15వేలు ప్రతీనెలా పెన్షను ఇవ్వడానికి అంగీకరించినదని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సైతం బీహార్ తరహా జర్నలిస్టు సమ్మాన్ పెన్షన్ యోజన పథకాన్ని మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. తమ లేఖను స్వీకరించిన రామచంద్రారావు సానుకూలంగా స్పందించినట్లు నరేష్ తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు జంగ సంపత్, జిల్లా కార్యవర్గ సభ్యులు పూసాల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## జూల లలితా ఆఖరి మజిలీ యాత్రకు సహాయం చేసిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పాత 39వ డివిజన్ మాతంగి కాలనికి చెందిన జూల లలితా (35)అనే గృహిణి గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ మంగళవారం రోజు తెల్లవారు జామున హాస్పిటల్ లో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు జూల లలితా అంత్యక్రియలు మంగళవారం రోజున జరుగనుండగా సహాయం కోరుతూ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ చేసి సహాయం కోరగా వెంటనే స్పందించి పాడే కు సంబంధించిన సామాన్లు మాతంగి కాలని మృతిరాలు ఇంటి వద్దకు పంపించినట్లు మృతి చెందిన జూల లలితా కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ చేసి సహాయం కోరగానే అంతిమయాత్ర కోసం పాడే కు సంబంధించిన సామాన్లు పంపించారని, సహాయం కోరగానే మాకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు, ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు .

## పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పోరాటం రెండో దశలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ధర్నా చేపట్టారు. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు బి.శ్యామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మేనిఫెస్టో పెట్టిన విధంగా సిపిఎస్‌ను రద్దు చేసి, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, జీవో నెంబర్ 25ను సవరించాలని ప్రతి పాఠశాలలో కనీస ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలని, 2003 డిఎస్ ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌కు ఆప్షన్ ఇవ్వాలని తెలిపారు. ఈ ధర్నా శిబిరానికి అధ్యక్ష వర్గంగా కె.కుమారస్వామి, సిహెచ్.పోచయ్య, ఎం.రాంకిషన్ రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా యుఎస్‌పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 5,571 ఎస్జీటీలందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలని అన్నారు. బిఎడ్ డిఎడ్ అర్హతలు ఉన్న ఎస్జీటీ లందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్‌ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతన చెల్లించాలని అన్ని రకాల పెండిరగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్ అనేది బెనిఫిట్స్ విడుదల చేయాలని, పెండిరగ్‌లో ఉన్న 5 డిఎలను విడుదల చేయాలని, పిఆర్‌సిని 1.7.2023 నుంచి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కె.లక్ష్మణ్, ఎ.సంతోష్ రెడ్డి, బి.పరశురాములులతోపాటు ఎస్‌కె శంషుద్దీన్, బి.కిరణ్, జె.కొమురయ్య, పి.రాజు, ప్రకాష్ రావు, జనార్ధన్ రాజకుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, వసుంధర, పద్మావతి, వాసవి, స్వప్న, జి.శ్రీనివాస్, రాజమోళి, లక్ష్మణ్, ఉమామహేశ్వర్, పిసిబి శాస్త్రి, ఎ.శ్రీనివాస్, ఎన్.రాజేష్, ప్రతాప్ చారి తదితరులున్నారు.

## కల్యాణలక్ష్మి దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలో నెలల తరబడి జాప్యం

**ముత్తారం, ప్రభాతవార్త.**

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ముత్తారం మండలంలోని కల్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులను అసహనానికి గురి చేస్తోంది. మండలంలో అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం దరఖాస్తులను ఆన్‌లైన్ చేసే విషయంలో నెలల తరబడి జాప్యం జరుగుతుంది. మండలంలోని ఓడేడు, ఇప్పలపల్లి, సర్వారం, లక్కారం, ఖమ్మంపల్లి, పోతారం, ముత్తారం, మచ్చుపేట, దరియాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 26 మంది లబ్ధిదారులు గత రెండు, మూడు నెలల కాలంలో కల్యాణ లక్ష్మికి మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించారు. అయితే రెవెన్యూ అధికారులు ఆ దరఖాస్తులను పరిశీలించి, ఆన్‌లైన్ చేయాల్సి ఉండగా,నిర్లక్ష్యం వహిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంలో కార్యాలయంలోని పలువురు అధికారులను లబ్ధిదారులు సంప్రదించినప్పటికీ పట్టించుకోవడం లేదని వారుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు త్వరితగతిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి కల్యాణ లక్ష్మి పథకం మంజూరు అయ్యేలా ఉన్నతాధికారులు చూడాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.